

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబ్‌నగర్
శుక్రవారం 4, ఆగస్టు 2017, పేజీలు 20



ఫోకస్
F.O.C.U.S



మొదట్లో మురిపించిన వరుణుడు ఇప్పుడు ముఖం చాటేయడంతో పంటలు ఎండుముఖం పట్టాయి. అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టిన అన్నదాత వాటిని చూసి, ఆందోళన చెందుతున్నాడు. జూన్‌లో సాధారణం కంటే 84.6 శాతం అధికంగా వర్షపాతం నమోదు కావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. 2,10,156 హెక్టార్లలో వివిధ పంటలను సాగు చేశారు. తీరా పంటలు పెరిగే దశలో జూలై నెల ఆసాంతం వర్షం జాడ లేకపోవడంతో వాడుతున్నాయి. ఇప్పటికే మొక్కజొన్న ఎండి, గలగలమంటోంది. బోర్లలో నీళ్లు అడుగంటి, నారు ఎండడంతో వరి సాగు ప్రశ్నార్థకంగా మారింది.

-మహబూబ్‌నగర్,
ఆంధ్రజ్యోతి ప్రతినిధి

- 2,11,093 హెక్టార్లకుగాను 2,10,156 హెక్టార్లలో పంటల సాగు
- నెల రోజులుగా ముఖం చాటేసిన వరుణుడు
- జూలైలో 36.8 మిల్లీ మీటర్ల తక్కువ వర్షపాతం నమోదు
- కృష్ణ మండలంలో 229.2 మిల్లీ మీటర్లకు కేవలం 20 మిల్లీ మీటర్లే..
- ఎండుతున్న మొక్కజొన్న, పత్తి
- వాడుతున్న వరి నారు
- ఆందోళనలో రైతులు

10,11

వాడుతున్న ఆశలు



హన్వాడలో వాడుపట్టిన మొక్కజొన్న పైరు

మక్తల్ మండలంలో
వర్షాభావంతో ఎండుతున్న పత్తి పైరు

నారాయణపేట మండలం
బోయిన్‌పల్లి తండాలో బోరులో నీరు లేక ఎండిన వరి



విలేకరులతో మాట్లాడుతున్న
మాజీ ఎమ్మెల్యే మల్లురవి

నమ్మకద్రోహి కేసీఆర్

- ప్రాజెక్టులకు కాంగ్రెస్ నాయకులు అడ్డుతగులుతున్నారనడం విడ్డూరం
- పీసీసీ ఉపాధ్యక్షుడు, మల్లురవి

7

ఉపాధి ఊసేదీ?

జిల్లాలో ఉపాధి హామీ పనుల సంఖ్య రోజు రోజుకు తగ్గుతోంది. గ్రామాల్లో వందల సంఖ్యలో కూలీలకు పనులు కల్పించాల్సి ఉండగా, కేవలం పదుల సంఖ్యలో వస్తున్నారు. ఈ నేపథ్యంలో టార్గెట్‌లో 50 శాతం పని దినాలు కల్పించకుంటే ఇంటికి పంపిస్తానని కలెక్టర్ రొనాల్డ్ రోస్ సిబ్బందికి ఇటీవల హెచ్చరికలు జారీ చేయడంతో యంత్రాంగం ఉరుకులు పరుగులు పెడుతోంది.

- మహబూబ్‌నగర్



ఫారంపాండ్ పనులు చేస్తున్న కూలీలు (పాత చిత్రం)


- నత్తనడకన పనులు
- జిల్లాలో 3.08 లక్షల మంది కూలీలు
- పనులకు వచ్చేది 17 వేల మంది మాత్రమే..
- రూ.221.14 కోట్లకుగాను రూ.67 కోట్లు మాత్రమే ఖర్చు
- గ్రామాల్లో 50 శాతం పనిదినాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశం
- వారం రోజుల డెడ్‌లైన్
- ఇక అకౌంట్ల ద్వారా చెల్లింపులకు నిర్ణయం

3

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

జిల్లా జనరల్ ఆస్పత్రిని.. కార్పొరేట్‌లా తీర్చిదిద్దేందుకు కృషి

● సూపరింటెండెంట్ డాక్టర్ రాంకిషన్



మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం) : జిల్లా జనరల్ ఆస్పత్రిలో ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించి కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని సూపరింటెండెంట్ డా.రాంకిషన్ అంటున్నారు. ఆస్పత్రిలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబంధించి ఆయన స్థానికంగా 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు..

జనరల్ ఆస్పత్రిలో గర్భిణుల కోసం లేబర్ రూంను ఏవిధంగా ఆధునీకరిస్తున్నారు..?

మొట్టమొదట ఆస్పత్రిలో లేబర్ రూం, ప్రసూతి వార్డులను ఆధునీకరించే పనులు చేపట్టాం. ఇందుకోసం కలెక్టర్ తన నిధుల నుంచి రూ.30లక్షలు మంజూరు చేయించారు. ఈ నిధులతో 4 పడకలుగా ఉన్న లేబర్ రూంను 8 పడకలుగా తీర్చిదిద్దుతున్నాం. అదేవిధంగా 10 పడకలతో ఎంఐసీని, మరో పది పడకలతో బాలింతల అబ్జర్వేషన్ వార్డులను ఏర్పాటు చేస్తున్నాం. ఇందుకు సంబంధించిన పనులు కూడా ప్రారంభమయ్యాయి.

వైద్యుల సమయ పాలనతో పాటు సంతకాలు వేరే వాళ్లు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి కదా.. దీనిపై మీరేమంటారు..?

ఖచ్చితంగా వైద్యులు 9గంటలకు ఆస్పత్రికి రావాల్సిందే. ఇందుకోసం లేట్ రిజిస్టర్‌ను కూడా పెట్టాం. సమయం దాటి వస్తే సగం పూట లీవ్ వేస్తున్నాం. ఇలాగే రెగ్యులర్‌గా చేసేవారికి మెమోలు జారీ చేస్తున్నాం. వారం రోజుల్లో బయోమెట్రిక్ ఏర్పాటు చేస్తున్నాం. ఇందుకు సంబంధించి టెండరు ప్రక్రియ పూర్తయ్యింది.

ప్రతిరోజు ఓపీ విభాగం వద్ద జనం రద్దీగా ఉంటున్నారు.. కనీసం వెళ్లడానికి వీల్లేకుండా ఉంది.. ఏం చర్యలు తీసుకుంటున్నారు..?

రద్దీ ఉంటున్న మాట వాస్తవమే. ఇందుకోసం ఓపీ విభాగాన్ని వేరే చోటుకు మారుస్తున్నాం. ఫార్మసీ డిస్పెన్సరీని కూడా వేరే చోటికి మార్చి జనానికి ఇబ్బందులు కలగకుండా చూస్తాం.

గర్భిణులు స్కానింగ్ కేంద్రం వద్ద ఇబ్బందులు పడుతున్నారు కదా.. తాగడానికి నీళ్లు లేని పరిస్థితి ఉంది.. దీనిపై ఏమంటారు..?

స్కానింగ్ కేంద్రం వద్ద రద్దీని నియంత్రించేందుకు గర్భిణులకు టోకెన్ విధానం పెడుతున్నాం. అంతేకాకుండా కొత్తగా స్కానింగ్ యంత్రాలను ఏర్పాటు చేయడంతో పాటు ఇద్దరు రేడియోలజిస్టులను తీసుకోవడానికి డీఎంఈ అనుమతి కోరాం. తాగడానికి నీళ్లు కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం.

ఆస్పత్రి ఆవరణతో పాటు వార్డుల్లో సైతం పారిశుధ్యం అధ్వానంగా ఉంది కదా.. ఏం చర్యలు తీసుకుంటున్నారు..?

పారిశుధ్యం విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నాం. శానిటేషన్ కాంట్రాక్టరును ఇదివరకే హెచ్చరించాం. కొందరికి నోటీసులు కూడా జారీ చేశాం. వారిని తొలగించాలని డీఎంఈకి లేటర్ పెట్టాం. అంతేకాకుండా ఆస్పత్రి ఆవరణలో పందులను కూడా తొలగించేందుకు మున్సిపల్ అధికారులకు లేఖ రాశాం.

ఆస్పత్రి వెనక భాగంలో, ఇతర విభాగాల్లో డ్రైనేజీ పైపులు పగిలిపోయి దుర్గంధమంతా బయట వస్తుంది కదా..?

డ్రైనేజీ పైపులు పాతవి కావడంతో పగిలిపోయాయి. వాటిని రూ.6లక్షలతో బాగు చేయించేందుకు కలెక్టర్ అనుమతి కూడా ఇచ్చారు. వాటి పనులు కూడా ప్రారంభమయ్యాయి.

మరుగుదొడ్లు చాలా తక్కువగా ఉండడంతో రోగుల బంధువులు ఆరుబయట మలమూత్రాలు చేస్తున్నట్లున్నారు..

ఆస్పత్రి ఆవరణలో కొత్తగా పురుషులు, స్త్రీల కోసం 10 చొప్పున మరుగుదొడ్లు ఏర్పాటు చేయించేందుకు సులభ్ నిర్వాహకులతో చర్చించాం. దీనికి సంబంధించి త్వరలోనే వారు మరుగుదొడ్లను ప్రారంభిస్తామని హామీ కూడా ఇచ్చారు.

ఆస్పత్రి ఆవరణలో పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగాయి. రాత్రిపూట రోగులు ఇబ్బందులు పడుతున్నట్లున్నారు కదా..

ఆస్పత్రి ఆవరణలో ఎల్ఈడీ లైట్లు కూడా ఇప్పించేందుకు కలెక్టర్ అనుమతి ఇచ్చారు. అదేవిధంగా ఆస్పత్రి ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించాం. ఖాళీ స్థలాల్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు కూడా నాటుతున్నాం. ఈనెల 5న ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని అనుకున్నాం. అలాగే రోగుల బంధువులు, వైద్య సిబ్బంది అందరు ఆస్పత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలి.

మల్లె సాగు.. బహు బాగు



కృషి

● పూల సాగుతో నష్టంలేని వ్యవసాయం
● కృషీవలుడు శ్రీనివాస్‌రెడ్డి
● పరిసర గ్రామాల అన్నదాతలకు ఆదర్శం

ముసాపేట : ప్రస్తుత రోజుల్లో వ్యవసాయమంటేనే గుండె నిబ్బరం చేసుకొని సాగుచేసే పరిస్థితి రైతులది.. వేసిన పంట చేతికందే దాక ఒకటే గుబులు.. ఓ వైపు పెట్టుబడి, మరోవైపు చీడపీడల బాధ.. మరోవైపు నీటి లభ్యత.. ఇలా విత్తు విత్తిన నాటి నుంచి పంట చేతికొచ్చే వరకు రైతుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది వ్యవసాయం.. కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర రాకుంటే ఆ రైతు పరిస్థితి అగమ్యగోచరమే..

ఇలాంటి పరిస్థితిలో మండలంలోని కొమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి అనే రైతు ఎలాంటి బెంగ లేకుండా తనకున్న మూడు ఎకరాల పొలంలో ముచ్చటగా వ్యవసాయం చేసుకుంటూ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. సదరు రైతు హ్యాపీగా సాగులో ముందుకు సాగుతున్నాడంటే దానికి కారణం అతను ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించుకోవడమే కారణం.

మూడెకరాల్లో పూల తోటలు..

శ్రీనివాస్‌రెడ్డి 19 ఏళ్ల క్రితం వరకు ఉన్న బోరు సహాయంతో అందరిలా వరి సాగు చేసేవాడు. ఆశించిన లాభాలు లేకపోవడంతో అతని ఆలోచన పూలతోట సాగు వైపు మళ్లింది. 1998లో రెండు ఎకరాల్లో కనకాంబరం, ఎకరం విస్తీర్ణంలో బొడ్డుమల్లె సాగు చేయడం ప్రారంభించాడు. నాటి నుంచి నేటి వరకు పూలసాగుతో నష్టాలు లేకుండా రాణిస్తున్నాడు. నాలుగేళ్ల కిందట కూలీల కొరత ఏర్పడడంతో కనకాంబరం తీసేసి దాని స్థానంలో చెరుకు సాగు చేస్తూ వస్తున్నాడు.

సూక్ష్మ సేద్యం.. రాబడి పదిలం..

తన మూడు ఎకరాల పొలంలో ఉన్న బోరుతో వ్యవసాయం సాగిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి డ్రిప్ సిస్టమ్ ద్వారా పంటకు నీరందిస్తున్నాడు. ఉన్న నీటిని సూక్ష్మసేద్యం విధానంలో సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడి సాధిస్తున్నాడు. ప్రతి రోజు బొడ్డుమల్లెలను కూలీలతో కోయించి దేవరకద్ర, మరికల్, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాల పూల వ్యాపారులకు విక్రయిస్తుంటాడు. డిమాండ్‌ను బట్టి రూ.180 నుంచి రూ.250 వరకు కిలో పూలను విక్రయిస్తూ నిత్యం రాబడి కళ్లచూస్తున్నాడు. మరో వైపు చెరుకు పంటలోనూ రికార్డు దిగుబడి సాధించి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు.

శ్రీనివాస్‌రెడ్డిని అనుసరిస్తున్న ఇతరులు..

ఉమ్మడి అడ్డాకుల మండలంలో మొట్టమొదట పూలతోట సాగు చేసింది శ్రీనివాస్‌రెడ్డినే. ఆయనను చూసి గ్రామానికి చెందిన పలువురు రైతులు పూలసాగు ప్రారంభించారు. దీంతో పాటు చెరుకుపంట మొట్టమొదట సాగుచేసి అధిక దిగుబడి సాధించడంతో శ్రీనివాస్‌రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని ఉమ్మడి మండలంలో నేడు చాలా మంది రైతులు చెరుకు సాగు వైపు మళ్లారు.

సాగుబాగున్నా కూలీల కొరత ఉంది..




రైతులు పంట మార్పిడి పాటిస్తే నష్టాలు లేని వ్యవసాయం సాధ్యమవుతుంది. 19ఏళ్లుగా పూలతోట సాగు చేసిన అనుభవం ఉంది. పూలతోట సాగు బాగున్నా కూలీల కొరత వేధిస్తోంది. ఇదొక్కటే కొంత ఇబ్బంది కలిగించే విషయం.

● శ్రీనివాస్‌రెడ్డి, రైతు



మల్లెతోటలో సెల్ఫీ తీసుకుంటున్న యువతీ యువకులు



విరగబూసిన మల్లెపూలు



తోటలో పూలు కోస్తున్న మహిళలు

కోరిన కోరికలు తీర్చే లక్ష్మీనర్సింహుడు

కోయిలకొండ రూరల్: 400ల సంవత్సరాల క్రితం నుంచి నిత్యపూజలందుకుంటున్న శ్రీలక్ష్మీనర్సింహస్వామి భక్తులకు కొంగుబంగారంగా నిలుస్తున్నాడు. మండల కేంద్రంలోని బ్రాహ్మణ వీధిలో వెలిసిన ఆ దేవాలయ విశేషాలు పూజారి రఘురామచారి మాటల్లోనే.. నాలుగు వందల ఏళ్ల క్రితం వెలమ రాజులు కోయిలకొండను పరిపాలించే సమయంలో కోటపై లక్ష్మీనర్సింహస్వామి దేవాలయాన్ని నిర్మించారు. అక్కడ ఆనాటి రాజులు పూజా కార్యక్రమాలు చేసేవారని చరిత్ర చెబుతోంది. అనంతరం ఓ వర్గానికి చెందిన వారు కోటపై గల దేవాలయాల విగ్రహాలను ధ్వంసం చేయగా అందులో చెక్కుచెదరని లక్ష్మీనర్సింహస్వామి విగ్రహాన్ని పూర్వికులు గ్రామంలోకి తీసుకువచ్చి వేద బ్రాహ్మణులచే ప్రతిష్ఠించి నిత్యం పూజలు చేస్తూ వస్తున్నారు. కోట కింద దేవాలయాన్ని నిర్మించి నాటి నుంచి నేటి వరకు విశేష పూజా కార్యక్రమాలతో స్వామి వారిని ఆరాధిస్తున్నారు. వైశాఖ పౌర్ణమి నాడు లక్ష్మీనర్సింహ్మస్వామి జయంతి కార్యక్రమాలతో పాటు, అమ్మవారి కల్యాణోత్సవం ఎంతో రమణీయంగా నిర్వహిస్తారు. దసరా సందర్భంగా శరన్నవరాత్రులను కన్నుల పండుగగా చేపడుతారు. అతి పురాతనమైనది కావడంతో రాష్ట్ర దేవదాయ శాఖ, గ్రామస్థుల సహకారంతో మూడు సంవత్సరాల క్రితం రూ.25 లక్షల అంచనాతో నూతన దేవాలయాన్ని నిర్మించారు. అదే ప్రాంతంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి వేద బ్రాహ్మణులైన పండితులచే వాయు, గ్రహ పూజలు చేశారు. మహిమాన్వితమైన లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్న వారి కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ప్రతి సోమవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని వెళ్తుంటారు.

ఆధ్యాత్మికం





రఘురామచారి


ఎక్స్‌కవేటర్‌తో చేపడుతున్న బైపాస్ పనులు

బైపాస్ పనులు షురూ

● ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే

రాజేంద్రనగర్: పాలమూరులో ఎట్టకేలకు బైపాస్ పనులు ప్రారంభమయ్యాయి. రూ.100 కోట్లతో చేపట్టనున్న ఈ పనులను ఏనుగొండ-దివిటిపల్లి నడుమ ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్, కలెక్టర్ రొనాల్డ్‌రోస్ గురువారం ప్రారంభించారు. బైపాస్ రహదారిలో ఎక్స్‌కవేటర్‌తో చదును చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పాలమూరు ప్రజల కల సాకారం కానుందన్నారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్య ఇక ఉండబోదన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా భూములు ఇస్తున్నారని, వారికి ధన్యావాదాలు తెలిపారు. వారికి నష్టం జరగనిమన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ రాధ, సింగిల్‌విండో చైర్మన్ కోరమోని వెంకటయ్య, కౌన్సిలర్ వనజ పాల్గొన్నారు.



ఉపాధి ఊసేదీ?


ఉపాధి పనులు చేస్తున్న కూలీలు(పాత చిత్రం)

- నత్తనడకన పనులు
- జిల్లాలో 3.08 లక్షల మంది కూలీలు
- పనులకు వచ్చేది 17 వేల మంది మాత్రమే..
- రూ.221.14 కోట్లకు గాను రూ.67 కోట్లు మాత్రమే ఖర్చు
- గ్రామాల్లో 50 శాతం పనిదినాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశం
- వారం రోజుల డెడ్‌లైన్
- ఇక అకౌంట్ల ద్వారా చెల్లింపులకు నిర్ణయం

● **నవాబ్‌పేట మండలం గురుకుంట గ్రామంలో 610 జాబ్ కార్డులు ఉండగా, 1,118 మంది కూలీలు ఉన్నారు. ఇందులో 313 మంది మాత్రం పనులకు వస్తారు. ప్రస్తుతం 87 మంది మాత్రమే పని చేస్తున్నారు.**

● **మిడ్జిల్ మండలం మన్ననూర్ గ్రామంలో 24 జాబ్ కార్డులు ఉండగా, 365 మంది కూలీలున్నారు. ఈ గ్రామానికి ఈ ఏడాది రూ.50 లక్షలు కేటాయించగా, గడిచిన నాలుగు నెలల్లో రూ.14 లక్షలు మాత్రమే ఖర్చు చేయగలిగారు. గ్రామంలో గురువారం కేవలం 35 మంది మాత్రమే పనికి హాజరయ్యారు.**

మహబూబ్‌నగర్: జిల్లాలో ఉపాధి హామీ పథకం ఊసే లేకుండా పోతుంది. రోజు రోజుకు పనుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. దాదాపుగా అన్ని గ్రామాల్లో పనులు నడుస్తున్నా అరకొరగానే కూలీలు వస్తున్నారు. ఒక్కో గ్రామంలో సగటున 40 మంది మాత్రమే పనికి వస్తుండడంతో పథకం నత్తనడకన సాగుతోంది. దాంతో పనుల్లో వేగం పెంచేందుకు అధికార యంత్రాంగం కాయకల్ప చికిత్సకు ఉపక్రమించింది. రెండ్రోజుల కిందట కలెక్టర్ పథకం అధికారులతో సమీక్ష నిర్వహించి, టార్గెట్‌లో 50 శాతం పని దినాలు కల్పించాలని, లేని పక్షంలో ఇంటికి పంపిస్తానని సిబ్బందికి హెచ్చరికలు జారీ చేశారు. దీంతో వారు పని దినాలను పెంచేందుకు ఉరుకులు పరుగులు తీస్తున్నారు. గ్రామాల వారీగా పనులు పెంచాలన్న ఉద్దేశంతో కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్నారు.

17 వేల మంది మాత్రమే పనికి

జిల్లాలో ప్రస్తుతం రోజు 17,631 మంది మాత్రమే పని చేస్తున్నారు. 463 గ్రామాలకు గాను 454 గ్రామాల్లో పనులు నడుస్తున్నాయి. అంటే ప్రతి గ్రామంలో సగటున 38 మంది మాత్రమే పని చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో 10-15 మంది మాత్రమే పనులకు వస్తున్నారు. చాలా గ్రామాల్లో ఇచ్చిన టార్గెట్‌లో 10వ వంతు కూడా పూర్తి కాకపోవడంతో ఆశించిన మేర ముందుకు సాగడం లేదు. ఇదే విషయమై కలెక్టర్ సిబ్బందిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో ఇచ్చిన టార్గెట్‌లో 50 శాతం పూర్తి కావాలని, ఇందు కోసం వారం రోజులు గడువు ఇస్తున్నట్లు హెచ్చరించారు.

40 వేల మొక్కలు నాటాలని లక్ష్యాలు

ప్రస్తుతం గ్రామాల్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, గుంతలు తీయడం పనులను చేస్తున్నారు. ప్రతి గ్రామానికి 40 వేల మొక్కలు నాటాలని లక్ష్యాలు విధించగా, దానిపైనే దృష్టి సారించారు. హరితహారంతో పాటు మిగతా పనులు కూడా చేయిస్తే కూలీల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. మరోవైపు వ్యవసాయ పనులు ఉన్నందున కూలీలు పనులకు రావడం లేదని క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది చెబుతున్నారు. అయితే వర్షాభావ పరిస్థితుల కారణంగా వ్యవసాయ పనులు అంతంత మాత్రంగానే ఉన్నాయని, ఈ నేపథ్యంలో కూలీలు, పని దినాల సంఖ్య పెంచాలని ఉన్నతాధికారులు ఆదేశిలిస్తున్నారు. దీంతో పాటు నెలరోజులుగా చేసిన పనికి డబ్బులు రాకపోడం కూడా పనుల నత్తనడకకు కారణమవుతోంది.

ఆధార్‌తో అకౌంట్‌లు

కూలీలకు ప్రస్తుతం పోస్టాఫీసు, స్మార్ట్‌కార్డు ద్వారా కూలీ డబ్బులు చెల్లిస్తున్నారు. ఇకపై అందరికీ ఆధార్ లింక్‌తో అకౌంట్లు తీయించాలని నిర్ణయించారు. అకౌంట్ ద్వారా అయితే పేమెంట్ జాప్యాన్ని నివారించవచ్చని, ఆ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. దీంతో అక్రమాలకూ అడ్డుకట్ట వేయొచ్చని అంటున్నారు.

ఈ ఏడాది రూ.221 కోట్లు టార్గెట్



జిల్లాలో ఈ ఏడాది రూ.221.14 కోట్ల పనులు చేపట్టాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు రూ.67 కోట్లు మాత్రమే ఖర్చు చేయగలిగారు. ఉపాధి పనులు ఏప్రిల్, మే, జూన్ మాసాల్లోనే పెద్ద ఎత్తున చేపట్టాల్సి ఉంటుంది. ఈ మూడు నెలల్లోనే దాదాపుగా 50 శాతానికిపైగా చేపట్టాల్సి ఉంది. కేటాయించిన నిధుల్లో ఇప్పటికే 50శాతం పూర్తికావాల్సి ఉంది. జిల్లాలో 2.78 లక్షల జాబ్ కార్డులు ఉండగా, 3.08 లక్షల మంది కూలీలు సభ్యులుగా ఉన్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల కారణంగా పనులు మరింత పెంచాల్సిన అవసరం ఉంది. ఇదే విధంగా నత్తనడకన సాగితే నిధులు మిగిలిపోయే అవకాశం ఉంది.

పెంచేందుకు చర్యలు



ప్రస్తుతం ఉపాధి పనులు తగ్గిపోయాయి. వ్యవసాయ పనులు ఉండడం కూడా పనులు తగ్గడానికి ఒక కారణం. ఇప్పుడు హరితహారం పనులు మాత్రమే సాగుతున్నాయి. పనులను పెంచేందుకు అధికారులు, సిబ్బందికి టార్గెట్‌లు ఇస్తున్నాం. ప్రతి గ్రామంలో 50 శాతం టార్గెట్‌లు పూర్తి కావాలని ఆదేశాలిచ్చాం. పనులు పెంచేందుకు అన్ని చర్యలూ తీసుకుంటాం.

– జగదీశ్వర్‌రెడ్డి, డీఆర్‌డీఓ



మహ్మదాబాద్‌లో ధర్నా చేస్తున్న మైనార్టీ విద్యార్థులు, నాయకులు

ఉపాధ్యాయులను నియమించాలని రాస్తారోకో

గండీడ్ : మండలంలోని మహ్మదాబాద్ మైనార్టీ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యాభివృద్ధి కుంటుపడుతోందని మండల కో-ఆప్షX మెంబర్ ఎస్కే రహీం, పలువురు మైనార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆ గ్రామంలోని ప్రధాన రహదారిపై మైనార్టీ విద్యార్థులు, నాయకులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల నుంచి మైనార్టీ పాఠశాల గురించి అధికారులు పట్టించుకోవడం లేదని, సరైన ఉపాధ్యాయులు లేక విద్యాభివృద్ధి కుంటుపడుతుందన్నారు. గతంలో ఎన్నో సార్లు కలెక్టర్, డీఈఓల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందన్నారు. కనీసం ఉపాధ్యాయులను నియమించకున్నా వలంటీర్లను నియమించినా ఈ పాఠశాల విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ప్రస్తుతం పాఠశాలలో 110 విద్యార్థులకు గాను ఇద్దరే కొనసాగుతున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించే వరకు ధర్నా విరమించబోమని అక్కడే కూర్చున్నారు. స్థానిక ఎస్సై నారాయణ విద్యాశాఖ అధికారులతో ఫోX లో సంభాషించి సమస్యను పరిష్కరించమని సూచించారు. అక్కడి నుంచి సానుకూలంగా హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో నాయకులు విజాద్‌హుస్సేX , మోసిX అలీ, అబ్దుల్‌ఖాదర్, ఎండీ ఇలియాస్, అన్వర్‌పాషా, ఎండీ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఎంపిక

గండీడ్ : మండలంలోని కొండాపూర్, మన్సూర్‌పల్లిలలో టీఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఆయా గ్రామాల అధ్యక్షులుగా చెన్నారం చంద్రయ్య, ఎం.అంజిలయ్య, ప్రధాన కార్యదర్శులుగా భీమయ్య, బోరు చెన్నయ్య, మొగులయ్య, సభ్యులుగా రామయ్య, వెంకటయ్య, చిన్నసాయిలు, సిద్దయ్య, భీమయ్య, నర్సింహులు, లాలు, రఘునందX , మొగులయ్య, ఆనంద్, బాలకిష్టయ్య, కొత్తపల్లి బాబు, శ్రీనివాసులును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ నాయకులు గోవర్దX , పవX కుమార్, దస్తయ్య తదితరులు పాల్గొన్నారు.

టీటీడీలో మహ్మదాబాద్ భజనపరుల కీర్తనలు

గండీడ్ : మండలంలోని మహ్మదాబాద్ గ్రామం నుంచి మల్లికార్జున భజన మండలి సభ్యులు టీటీడీలో నిర్వహించిన హరినామ సంకీర్తనల్లో భాగంగా అక్కడ రెండ్రోజులుగా కీర్తనలు ఆలపిస్తున్నారు. భజన కార్యక్రమంలో రాంచంద్రయ్య, నర్సింహులు, వేణుగౌడ్, అశోక్, జెట్టి నర్సింహులు, శ్రీనయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ చేపట్టే వరకు ఆందోళన

హన్వాడ : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో పెట్టి ఆమోదించే వరకు దీక్ష కొనసాగిస్తూ గ్రామాల్లో ఆందోళనలు చేపడుతామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొక్కి రాములు హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన దీక్ష గురువారం మూడో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత పెద్దఎత్తున దీక్షలు చేపడుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ఆమోదించకుంటే బీజేపీ, టీఆర్ఎస్‌లకు వచ్చే రోజుల్లో మా తఢాకా చూపిస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అంజనేయులు, వెంకటయ్య ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే మా ధ్యేయం : ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ రూరల్ : గ్రామాల అభివృద్ధే టీఆర్ఎస్ పార్టీ ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో గురువారం ఎX ఆర్ఈజీఎస్ నిధులు రూ.13 లక్షలతో గ్రామ పంచాయతీ బిల్డింగ్, రూ.30లక్షలతో సీసీరోడ్లు, రూ.2 లక్షలతో ప్రాథమిక పాఠశాలలకు వంట గది నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మొగులప్ప, ఎంపీపీ సావిత్రి, గ్రామ సర్పంచX లక్ష్మి, ఉపసర్పంచX కుర్మయ్య, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎండుతున్న పంటలతో..

అన్నదాతల ఆందోళన

- ముఖం చాటేసిన వరుణుడు
- దిక్కుతోచని స్థితిలో రైతులు

గండీడ్ : వర్షాకాలం రాగానే రైతులంతా ఎంతో ఆశతో కొద్దోగొప్పో పంటలను సాగు చేశారు. తీరా ఇప్పుడు వరుణుడు ముఖం చాటేయడంతో పంటలు ఎండుముఖం పట్టాయి. దీంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. రోజురోజుకు పంట పొలాలను చూసి దిగాలు చెందుతూ చేసిన అప్పులు ఎలా తీర్చాలోనని ఆందోళన చెందుతున్నారు. ఎంతో ఆశతో తొలకరి వర్షాలకు పంటలు సాగు చేసుకున్నారు. అయితే విత్తిన నెల రోజులైనా మళ్లీ వర్షాలు కురవకపోవడంతో పంటలన్ని ఎండుముఖం పట్టాయి. ఇలానే మరో వారం రోజులు వర్షాలు కురవకుండా ఉంటే పంటలన్ని పూర్తిగా ఎండిపోయే పరిస్థితి ఉంది.

హన్వాడ : వర్షాలు లేక సాగుచేసిన పంటలు ఎండిపోతుండడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మండలంలో 1,400ల హెక్టార్లలో మొక్కజొన్న పంటను సాగు చేశారు. కంది, పచ్చజొన్న పంటలు కూడా వెయ్యి ఎకరాల్లో సాగు చేశారు. అయితే వర్షాలు జూలైలో సాధారణం కన్నా అతి తక్కువ వర్షం కురవడంతో సాగు చేసిన పంటలు వాడిపోతున్నాయి. దీంతో మండల రైతుల్లో ఆందోళన మొదలైంది. మరోపక్క బోరుబావుల్లో భూగర్భజలాలు అడుగంటిపోవడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ప్రభుత్వం కూడా రుణమాఫీ పూర్తిస్థాయిలో ఇవ్వకపోవడం, పంటల సాగు కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలని తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదు..



వర్షాలు లేక వేసిన పంటలు ఎండుముఖం పట్టడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో దిక్కుతోచడం లేదు. తొలకరి వర్షాలకు వేలకొద్ది అప్పులు చేసి పంటలను సాగుచేస్తే అవి మాత్రం సాగు చేస్తే వర్షాలు లేక పూర్తిస్థాయిలో ఎండుముఖం పట్టాయి. ఇప్పటికిప్పుడు వర్షం వస్తే తప్పా లాభం లేదు.

● పి.వెంకన్న, రైతు, రుసుంపల్లి, గండీడ్ మండలం



హన్వాడ సమీపంలో ఎండుతున్న మొక్కజొన్న పంట

'వ్యాధుల నిర్మూలనకు కృషి చేయాలి'

గండీడ్ : వ్యాధుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గాదిర్యాల్ ఏఎX ఎం శైలజ అన్నారు. గురువారం మండలంలోని గాదిర్యాల్ గ్రామంలోని పాఠశాలలో తట్టు, రుబెల్లా వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాధులపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి సకాలంలో చికిత్సలు నిర్వహించుకున్నట్లైతే ఆరోగ్యంగా ఉంటారన్నారు. తట్టు, రుబెల్లా వ్యాధుల నిర్మూలనపై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ వ్యాధుల నిర్మూలన కోసం త్వరలో 9 నెలల నుంచి 16 సంవత్సరాల వయసు గల వారందరికి టీకాలను వేయించాలని సూచించారు.

'విధిగా వ్యాక్సిX వేయించాలి'

రామన్నపల్లి (హన్వాడ) : రుబెల్లా వ్యాక్సిX ను విధిగా 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు వేయించాలని హెల్త్ సూపర్‌వైజర్ చంద్రశేఖర్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు అశ్వినిచంద్రశేఖర్‌లు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని రామన్నపల్లి గ్రామంలో రుబెల్లా టీకాపై అవగాహన కార్యక్రమంతో పాటు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు వారు హాజరై మాట్లాడారు. సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ పొందేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. తల్లిపాలు పిల్లలకు ఆరోగ్యకరమని అంగX వాడీల ద్వారా అందించే పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అనంతరం గర్భిణులకు, బాలింతలకు గుడ్డు, పోషక ఆహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు ఆనందమ్మ, రాములమ్మ, అంగX వాడీ కార్యకర్తలు వీరమణి, ఇందిర, బాలమణి, సుచిత్ర, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



గాదిర్యాలలో మాట్లాడుతున్న ఏఎX ఎం శైలజ



రామన్నపల్లిలో గర్భినులకు గుడ్లు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు, అంగX వాడీ కార్యకర్తలు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

మొక్కజొన్న పంటను వాడిపోకుండా చూసుకోవాలి

● ఏఓ చంద్రమౌళి



హన్వాడ : మొక్కజొన్న పంటను వాడిపోకుండా యూరియా, నీటితో కాపాడుకోవాలని ఏఓ చంద్రమౌళి అంటున్నారు. ఆయన స్థానికంగా 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు..

మొక్కజొన్న పంట వాడిపోకుండా ఎలా కాపాడుకోవాలి..?

రెండు గ్రాముల యూరియా, ఒక లీటర్‌తో నీటితో కలిపి పిచికారి చేస్తే మొక్కజొన్న పంట కొన్ని రోజులు వాడిపోకుండా ఉంటుంది. ఒక ఎకరాకు రెండు కిలోల యూరియా సరిపోతుంది.

ఇది ఎన్ని రోజులు పని చేస్తుంది..?

పిచికారి చేసిన వారం రోజుల పాటు పంట వాడిపోదు. ఈ విషయాన్ని రైతులు గుర్తుంచుకొని పిచికారి చేసుకోవాలి.

మండలంలో ఎన్ని హెక్టార్లలో మొక్కజొన్న పంటను సాగు చేశారు..?

దాదాపు పద్నాలుగు వందల హెక్టార్లలో మొక్కజొన్న పంటను సాగు చేశారు. వర్షాలు సంవృద్ధిగా పడి ఉంటే మరో వెయ్యి హెక్టార్లలో పంట సాగు చేసేవారు.

పంటలు ఎండిపోతుంటే రైతులను ఆదుకునేందుకు ఏం చర్యలు చేపట్టారు..?

ప్రత్యామ్నాయ పద్ధతులు, ప్రభుత్వం ఇస్తున్న సూచనలు రైతులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నాం. ప్రస్తుతం పంట వివరాలను నమోదు చేసుకుంటున్నాం.

మ. నగర్ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9100901417
ఎంపీడీఓ	8008901021
ఎస్సై	9440795708
వ్యవసాయ ఏడీ	7288894300
ఎంఈఓ	9490411969
విద్యుX ఏఈ	9440813890
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660171
ఆర్అండ్ బీ ఏఈ	9440819260
ఐబీ ఏఈ	9701375933
ఏపీఎం	8790990653

గండీడ్ మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	9949995465
తహసీల్దార్	9100901419
ఎంఈఓ	9490501256
ఎస్ఐ	9440627266
వ్యవసాయ అధికారి	7288894664
ఏపీఎం	9177303893
ఏపీఓ	7095505237
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	8886332085
ఎఫ్ఎస్ఓ	9490019169

హలో.. Hello Andhrajyothy
ఆంధ్రజ్యోతి

మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా..
పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటు న్నారా..
మాకు ఉప్పందించండి..

హన్వాడ	94411 66082
మహబూబ్‌నగర్ రూరల్	81067 53804
గండీడ్	96407 05466

శాస్త్రీయ సమాజాన్ని నిర్మించాలి

● జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ఆదినారాయణ



మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఆదినారాయణ

అమ్రాబాద్: మారుతున్న సమాజంలో విద్యార్థులు మరింత మార్పుకు సిద్ధంగా ఉండాలని, మూఢనమ్మకాలు నమ్మకుండా శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం కృషి చేద్దామని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ఆదినారాయణ అన్నారు. ఆయన గురువారం అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ పీటీజీ గురుకుల విద్యాలయంలో మూఢనమ్మకాలపై సైన్స్ టెక్నాలజి, హిప్నాటిజం, మంత్రా లు, చేత బడుల విషయాలపై విద్యార్థులను 4 విభాగాలుగా ఏర్పాటు చేసి వివిధ రంగాల్లో వారికి అవగాహన కల్పించారు. మారుతున్న సమాజంలో మానవుడు అంతరిక్షానికి వెళ్లినా చేతబడి అనే అంశాలపై గ్రామాల్లో అనేక ఆగడాలు ఎదురవుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 5 జిల్లాలో విద్యార్థులకు ఈ అవకాశాన్ని ఏర్పాటు చేయాలని కోరిందన్నారు. అందులో భాగంగానే మన్ననూర్ పీటీజీ విద్యాలయంలో చెంచు విద్యార్థులు ఉంటారనే ఉద్దేశ్యంతో సైన్స్ టెక్నాలజీ మారుతున్న మార్పులపై, మూఢనమ్మకాలపై రెండు రోజుల పాటు విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. సమావేశానికి స్థానిక సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకుడు బలరాం, ప్రొఫెసర్ నాయుడు, మనోహర్, రామకృష్ణ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం

● టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కిషోర్‌కుమార్

వనపర్తి పురపాలకం: విద్యార్థి ప్రజాసమస్యలపై ఉద్యమిస్తున్న టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కిషోర్ రెడ్డి మండిపడ్డారు. గురువారం పట్టణంలోని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం నాంపల్లి ఎక్సైజ్‌కార్యాలయం ముందు నిరసన తెలియడానికి శాంతియుతంగా వెళ్తున్న రేవంత్‌రెడ్డిని, పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డిలను అక్రమంగా అరెస్టు చేయడం తెలంగాణలో రాచరికపాలనకు నిదర్శనమని విమర్శించారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మారుస్తానన్న కేసీఆర్ డ్రగ్స్ తెలంగాణగా మారుస్తున్నాడన్నారు. ఈ డ్రగ్స్ మాఫియాలో ఎంతో మంది విద్యార్థులు బలికావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రవిప్రసాద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెంకటేష్, నాయకులు రాజు, ఖలీల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు పార్టీ అండ

● మాజీ ఎంపీ మందా జగన్నాథం


బాధితురాలికి చెక్కు అందజేస్తున్న నాయకులు

ఉండవల్లి: టీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అధిష్టానం ఎప్పుడు అండగా ఉంటుందని మాజీ ఎంపీ మందాజగన్నాథం అన్నారు. మండలంలోని కంచుపాడు గ్రామంలో తెరాస కార్యకర్త లోకేష్‌నాయుడు గత కొంతకాలం క్రితం మృతి చెందడంతో గురువారం ఆయన భార్య సుమిత్రకు పార్టీ అధిష్టానం నుంచి రూ.2,00,000 చెక్కును అందజేయడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ ఎంపీ మందా జగన్నాథం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అధిష్టానం అండగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం చేపట్టే పథకాలు ప్రజల్లోకి తీసుకుపోవాలని కార్యకర్తలకు సూచించారు. తెరాస కార్యకర్త లోకేష్ నాయుడు మృతి చెందడంతో అధిష్టానం రూ.2లక్షల ఆర్థిక సహాయం అందజేసిందని అన్నారు. కార్యక్రమంలో అలంపూర్ టీఆర్ఎస్ ఇన్ చార్జీ మందా శ్రీనాథ్, మార్కెట్‌యార్డు చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు

ప్రాజెక్టుల పేరుతో

మా ప్రాంతాన్ని ఎడారిగా మార్చొద్దు

● విఘ్నేష్‌పూర్ గ్రామస్థుల ఆందోళన


లారీలను నిలిపివేసిన విఘ్నేష్‌పూర్ గ్రామస్థులు

ఉప్పునుంతల: నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఉప్పు నుంతల, వంగూరు పరివాహక ప్రాంతాల్లోని డిండి ప్రాజెక్టు దుందుభి నది నుంచి పాలమూర్ రంగారెడ్డి ప్రాజెక్టుకు ఇసుకను తరలిస్తూ మా ప్రాంతాన్ని ఎడారి చేయొద్దని వంగూరు మండలంలోని విఘ్నేష్‌పూర్ గ్రామస్థులు గురువారం ఇసుకను తరలిస్తున్న లారీలను అడ్డుకుని ఆందోళనకు దిగారు. గత 2-3 సంవత్సరాల నుంచి వర్షాభావ పరిస్థితులు అనుకూలించక కుదేలవుతున్న అన్నదాతలు రెండు మూడేళ్ల నుంచి దుందుభీలోని ఇసుక మేటల నీటి ఆధారంగా వ్యవసాయం కొనసాగిస్తుండగా ఈ సంవత్సరం జూన్ నుంచి పాలమూర్ రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న సింగరాజుపల్లి, మగ్గిగూడెంలో రిజర్వాయర్‌కు నల్లగొండ జిల్లా కలెక్టర్ నుంచి ఇసుక అనుమతులు పొంది ప్రతి రోజు టన్నుల కొద్ది ఇసుక రవాణా చేస్తుండడంతో ఈ ప్రాంతంలోని భూగర్భ జలాలు అడుగంటి పోయి బోర్లు చుక్క నీరు లేకుండా ఎండుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇసుకను తరలిస్తున్న క్వారీ వద్ద విఘ్నేష్‌పూర్ గ్రామస్థులు బుధవారం రాత్రి నుంచి లారీలను అడ్డుకుంటే గురువారం ఉదయం కాంట్రాక్టర్ నల్గొండ జిల్లా డిండి పోలీసులతో భయభ్రాంతులకు గురి చేయిస్తున్నాడని వారు వాపోయారు. నిబంధనలను ఉల్లంఘించి 20 ఫీట్ల లోతు వరకు తవ్వి ఇసుకను తరలిస్తుండడంతో సాగునీరే కాకుండా రాబోయే రోజుల్లో తాగునీటికి కూడా ఇబ్బంది ఏర్పడుతుం దని గ్రామస్థులు ఆందోళన చెందు తున్నారు.

తరలింపు నిలిపివేయాలని

ఉప తహసీల్దార్‌కు వినతి

ఇసుక తరలింపును నిలిపి వేయాలని స్థానిక ఉప తహసీల్దార్ శ్రీనివాసులుకు విఘ్నేష్‌పూర్ గ్రామస్థులు రమేష్, జంగయ్య, సత్యనారాయణ, బక్కయ్య, బచ్చయ్య, చంద్రయ్య, శ్రీశైలంలు గురువారం వినతి పత్రం అందజేశారు.

ఇసుక లారీలను అడ్డుకున్న రైతులు

వంగూరు: డిండిచింతపల్లి దుందిబి వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న లారీలను బుధవారం మండల పరిధిలోని చాకలిగుడిసెల రైతులు అడ్డుకున్నారు. లారీలు భారీగా నిలిచి పోవడంతో పోలీస్‌లు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఇసుక భారీగా తరలించుకుపోవడంతో భూగర్భజలాలు అడుగంటి పోయి డిండి నది పరివాహక ప్రాంతం అంతా ఎడారిగా మారే అవకాశం ఉందని రైతులు పోలీస్‌ల ముందు వాపోయారు. వెంటనే ఇసుక అనుమతులను రద్దు చేసి వాగులో ఇసుక తవ్వకాలను నిలిపి వేయాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వసతి గృహ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

● రాష్ట్ర వసతి గృహాల ప్రణాళిక పాలనాధికారి ప్రత్యూష


అధికారులతో మాట్లాడుతున్న అధికారి ప్రత్యూష

అమ్రాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం వారికి ప్రత్యేక మెనూ తయారు చేసిందని తెలిపారు. ఆ మెనూను పాటించని వసతి గృహాల అధికారులపై చర్యలు తప్పవని రాష్ట్ర వసతి గృహాల ప్రణాళిక పాలన అధికారి ప్రత్యూష అన్నారు. గురువారం ఐటీడీఏ, మాడా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం చేయూతనిస్తుందని వివరించారు. వసతి గృహాలకు డబుల్ బెడ్లు మంజూరు అయ్యాయని, త్వరలో పంపిణీ చేస్తామని ఆమె పేర్కొన్నారు. వసతి గృహాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన మెనూ సక్రమంగా పాటించడం లేదనే ఆదేశాలు అందాయని, అందులో భాగంగానే అమ్రాబాద్ మండలంలోని జంగరెడ్డిపల్లి, మన్ననూర్ తదితర హాస్టళ్లను పరిశీలించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు వారంలో ఒక సారి మటన్, రెండు సార్లు చికెన్ అందే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత వార్డెన్‌లపై ఉందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని వసతిగృహాల్లో ఎలాంటి సమస్యలున్నాయనే అంశంపై పరిశీలన కొనసాగుతుందన్నారు. వసతిగృహాల్లోని సమస్యలు పరిష్కరించేందుకు ఆయా శాఖలతో ప్రణాళికలు తీసుకొని తమకు అందజేసినట్లైతే సమస్యలు లేకుండా కృషి చేస్తామన్నారు. ఎస్టీ వసతిగృహ అధికారులు తప్పులు చేయకుండా ఒక యాప్‌ను తయారు చేశామని, ఆ యాప్‌తో వారికిచ్చిన టాబ్‌లో సందేశాలు తెలుసుకోవడానికి మంచి మార్గమని తెలిపారు. ఆ యాప్ విద్యాలయాల్లో ఉన్నప్పుడే పనిచేస్తుందన్నారు. వార్డెన్‌లను అడిగి విద్యార్థుల బాగోగుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీటీడీఓ మంగ్యానాయక్, మాడా డీటీ జాఫర్, నాగరాజు, అంజనేయులు పాల్గొన్నారు.

కేసీఆర్ గాలి మాటలు మానుకోవాలి

● దళితులను చిన్న చూపు చూస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం

● మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్


మాట్లాడుతున్న మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్

కల్వకుర్తి అర్బన్: సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాబట్టే మీ ఆటలు సాగుతున్నాయని, సీఎం కేసీఆర్ ఇప్పటికైనా గాలి మాటలు మానుకోవాలని మాజీ మంత్రి, చిత్తరంజన్‌దాస్ పేర్కొన్నారు. దేశంలో సంక్షేమ పథకాలు అమలు చేసింది కాంగ్రెస్ పార్టీయేనని, 60ఏళ్ల తెలంగాణ పోరాటాన్ని గుర్తించింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన తెలిపారు. సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వకపోతే టీఆర్ఎస్ ఉద్యమనేత కేసీఆర్ అడ్రస్ ఎక్కడుండునో గుర్తించాలన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి చిత్తరంజన్‌దాస్ విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో జూరాల, నెట్టెంపాడు, కల్వకుర్తి చేపట్టింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 80శాతం పూర్తి చేశారని, మిగిలిన 20శాతం పూర్తి చేయడానికి తెలంగాణ ప్రభుత్వానికి మూడేళ్ల పట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు కేఎల్ఐ ఎపిసోడ్‌కు బాధ్యుడని విమర్శించారు. సామాజిక తెలంగాణకు న్యాయం చేస్తే.. జేఏసీ చైర్మన్ కోదండరాం, ప్రజా గాయకుడు గద్దర్‌లు మీ విధానాన్ని ఎందుకు ప్రశ్నిస్తారని నిలదీశారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని, కేసుల పేరుతో అన్ని వర్గాలను తమ అధీనంలోకి తెచ్చుకుంటున్నారని విమర్శించారు. నయీం కేసుతో పాటు నీ కుమారుడు కేటీఆర్ నియోజకవర్గంలో దళితులపై దాడులు జరగడం, నీ పాలన తీరును బయట పెడుతుందని మాజీ మంత్రి ఘాటుగా విమర్శించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు బేడీలు వేసి చరిత్ర సృష్టించిందని ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కేసీఆర్ విమర్శించడం మానుకోవాలని హెచ్చరించారు. అనంతరం అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ... మంత్రి కేటీఆర్‌కు పార్లమెంట్ మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. తాను అడిగే ఐదు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 100శాతం రుణమాఫీ జరిగిందా, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు 6లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నారా, పంట నష్ట పరిహారం అందించారా, 2018 ఖరీఫ్ నాటికి రైతులకు ఎరువులకు ఇచ్చే రూ.4వేలను ఈ 2017 ఖరీఫ్, రబీకి సైతం వర్తింపజేయాలని, సన్న, చిన్న కారు రైతులకే ఇస్తామన్న విధానాన్ని ఎత్తివేసి రైతులందరికి ఇవ్వాలన్నారు. రూ.28.05 కోట్లతో 4కోట్ల 28 లక్షల గొర్రెను కుర్మ యాదవులకు అందించాలని డిమాండ్ చేశారు. వీటిని అమలు చేసే దమ్ము ప్రభుత్వానికి ఉంటే తెలుపాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలు గోపి, రాజా తదితరులు ఉన్నారు.

నియోజకవర్గంలోని రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు

జడ్చర్ల : 9849038660 | నవాబ్‌పేట : 9502441223
మిడ్జిల్ : 9441365269 | బాలానగర్ : 9948900509

ఆంధ్రజ్యోతి దినపత్రిక కోసం : 9494828556

సినిమా గైడ్

వెంకటరమణ: దండుపాళ్యం
దేవి : గౌతమ్‌నందా
రాఘవేంద్ర : వాసుకి
శ్రీనివాస : ఫిదా

విద్యుత్ కోసం రైతుల ఆందోళన

మిడ్జిల్: మండలంలోని బోయిన్‌పల్లిలో విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా ఉంటోందని, రైతులకు ఇబ్బందులు పడుతున్నా విద్యుత్‌శాఖ అధికారులు పట్టించుకొవడంలేదని గ్రామానికి చెందిన రైతులు మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌ముందు గురువారం ఆందోళన నిర్వహించారు. విద్యుత్ సరఫరా సక్రమంగా జరగకపోవడంతో వేసిన కొద్దిపాటి పంటలు ఎండిపోతున్నాయని రైతులు అవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కారించకుంటే రోడ్డు బైటాయించి ధర్నా, రస్తారోకోలు చేపడుతామని వారు హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో రైతులు రామకృష్ణారెడ్డి, వెంకటయ్య, కృష్ణయ్య, నారాయణ్‌రెడ్డి, బంగారు, చెంద్రయ్య, హరికృష్ణారెడ్డి, నర్సింహ్మారెడ్డి, కాశిరెడ్డి, తదితరులున్నారు.

తల్లిపాలతో రోగ నిరోధక శక్తి

మిడ్జిల్: తల్లిపాల ప్రాముఖ్యత గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొవాలని, పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి పాలను పట్టించడంతోనే బిడ్డకు రొగనిరొధక శక్తి పెరుగుతుందని అంగన్‌వాడీ కార్యకర్త వెంకటమ్మ అన్నారు. గురువారం మండలంలోని కొత్తూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. బాలింతలు, గర్భినీలు పౌష్టికహరం తీసుకొవాలని పుట్టిన బిడ్డకు తల్లిపాలు తప్పక పట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళసమైఖ్య అధ్యక్షురాలు రంగమ్మ, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

మిజిల్స్, రుబెల్లాపై అవగాహన

మిడ్జిల్: ప్రతి గ్రామంలోని తొమ్మిది నెలల నుంచి పదిహేను సంవత్సరాల లోపు చిన్నారులందరికి మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్‌న్ను తప్పనిసరిగా వేయించాలని మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యుడు శివకాంత్ తెలిపారు. మండలంలోని అయ్యవారిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో గురువారం మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేష్, వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

మిడ్జిల్: వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి అమోదింపజేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గణేష్‌మాదిగ ఆద్వర్యంలో చేపట్టిన రిలే దిక్షలు గురువారం 11వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలలో బాలు, శివ, రమేష్, రాములు, గంగాధర్, శ్రీకాంత్, సంజీవ, నర్సింహ్మా, దాసు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరి ఫీల్డ్‌అసిస్టెంట్‌ల సస్పెండ్

జడ్చర్ల: జడ్చర్ల మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు పాల్పడిన ఇద్దరి ఫీల్డ్ అసిస్టెంట్‌పై వేటు పడిందని జడ్చర్ల ఎంపీడీవో మున్నీ గురువారం తెలిపారు. ఈజీఎస్ ఏపీఓ భారతి, ఈసీ కృష్ణయ్య, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్‌అసిస్టెంట్‌లకు షోకాజ్‌నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. మండలంలోని నసరుల్లాబాద్ ఫీల్డ్‌అసిస్టెంట్ మల్లేష్, పోలేపల్లి ఫీల్డ్‌అసిస్టెంట్ నర్సిములును సస్పెండ్ చేస్తూ పీడీ ఉత్తర్వులు జారీచేసారని ఆయన వివరించారు.

హరితహార కార్యక్రమం తనిఖీ

జడ్చర్ల: మండలంలోని చెర్లపల్లిలో గురువారం హరితహారం కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ జగదీశ్వర్‌రెడ్డి తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభం నాటి నుంచి నేటి వరకు సుమారు 6వేల మొక్కలను గ్రామపంచాయతీ పరిధిలో నాటించడానికి సీనియర్ మేటీ తీసుకెళ్లి, మొక్కలు నాటకుండ కుప్పగా పోసారన్న గ్రామస్థుల ఫిర్యాదు మేరకు తనిఖీ నిర్వహించారు. నాటడానికి తీసుకెళ్లిన 6వేల మొక్కలలో కేవలం 500 మొక్కలు నాటడం, మిగిలినవన్నీ గ్రామ శివారులో కుప్పగా పోసిఉండడాన్ని ఆయన పరిశీలించారు. సీనియర్‌మేటీపై డీఆర్డీఏ పీడీ జగదీశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. కాగా, తాజాగా ఈజీఎస్ సిబ్బందితో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.

పోలీసులకు నెమలి అప్పగింత

జడ్చర్ల: బాదేపల్లి పట్టణంలోని రాంమందిరం సమీపంలో గంజ్‌లోకి వచ్చిన నెమలిని అదే ప్రాంతానికి చెందిన నూకలభరత్ గురువారం జడ్చర్ల పోలీసులకు అందచేసారు. అటవీప్రాంతం నుంచి పట్టణప్రాంతానికి వచ్చిన నెమలి, గంజ్ సమీపంలో ఉండగా, నెమలిని పట్టుకుని జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు.

అధ్యాపకుల కోసం దరఖాస్తులు

జడ్చర్ల: జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్స్ కోర్సు బోధించుటకు అతిథి అధ్యాపకుల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ గోవింద్‌భూషణ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 8న ఉదయం 10గంటలకు కళాశాలలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

మట్టిని తోడేస్తున్న తోడేళ్లు

- ఎలాంటి అనుమతులు లేకుండానే తరలింపు
- చోద్యం చూస్తున్న అధికారులు




జేసీబీతో మట్టిని తవ్వుతున్న దృశ్యం, లారీల్లో తరలిస్తున్న మట్టి

జడ్చర్ల: చెరువులోని ఒండ్రుమట్టిని పంటపొలాల్లో వేసుకుని, వ్యవసాయక్షేత్రాన్ని సారవంతమైన భూమిగా మార్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మిషన్‌కాకతీయ కార్యక్రమాన్ని చేపడుతుండగా, అందుకు భిన్నంగా జడ్చర్ల మండలంలోని పోలేపల్లిలోని రంగనాయకచెరువులో నుంచి మట్టిని అక్రమార్కులు తోడేస్తున్నారు. ఇది కేవలం ఒక్క పోలేపల్లిలోని చెరువుకు పరిమితం కాకుండ, మండలంలోని అతిపెద్దచెరువులలో నుంచి అక్రమంగా ఒండ్రుమట్టిని తరలిస్తున్నారు. అక్రమార్కులకు కొందరు ప్రజాప్రతినిధులు, నాయకులు పూర్తి సహయ, సహకారాలు అందిస్తుండడంతో ప్రతి రోజు సుమారు వందలాది లారీలలో ఒండ్రుమట్టిని తరలిస్తున్నారు. ఇదేంటని ప్రశ్నించేవారి ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇదిలా ఉండగా చెరువులలోని ఒండ్రుమట్టిని పంటపొలాల్లో వేసుకోవడానికి సైతం అను మతులుండాలన్న నిబంధనలుండగా, అందుకు భిన్నంగా ఇరిగేషన్‌శాఖ అధికారులకు కనీస సమాచారం లేకుండానే ఒండ్రుమట్టిని తరలిస్తున్నారు. మండలంలోని పోలేపల్లి, నసరుల్లాబాద్ చెరువులలోని మట్టిని ఇప్పటికే వందలాది లారీలలో తరలిస్తున్న విషయాన్ని మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, అక్రమ తరలింపును అరికట్టలేకపోయారు. మట్టి తరలింపు ప్రక్రియను నిలిపివేయాలని అధికారులు ఆదేశించినా, తమకు ప్రభుత్వం నుంచి అనుమతులున్నాయంటూ దాటవేస్తున్నారు. ఇప్పటి వరకు అనుమతి పత్రాలను అధికారులకు ఇవ్వకుండానే, అక్రమంగా మట్టి తరలింపు ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ఈ అంశాన్ని మండల తహసీల్దార్ లక్ష్మీనారాయణను వివరణ కోరగా మండలంలోని పోలేపల్లిలోని శ్రీరంగనాయకచెరువులో నుంచి మట్టిని తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులున్నాయని ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణం చేపడ్తున్న సంబంధిత అధికారులు వెల్లడించారని, కానీ అనుమతి పత్రాలు సమర్పించలేదని ఆంధ్రజ్యోతికి చెప్పారు. ఇదే అంశంపై ఇరిగేషన్‌శాఖ ఏఈ భరత్‌సింహరెడ్డిని వివరణ కోరగా మండలంలోని నసరుల్లాబాద్, పోలేపల్లి చెరువులలో నుంచి మట్టిని తరలిస్తున్నారని, ఈ అంశంపై తమకు ఎలాంటి సమాచారం లేకుండానే తరలిస్తున్నారని ఆంధ్రజ్యోతికి వివరించారు. ఇదిలా ఉండగా అక్రమంగా ఒండ్రుమట్టిని తరలిస్తున్న అంశంపై పోలేపల్లి గ్రామానికి చెందిన కొందరు యువకులు హైకోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమయ్యారని తెలిసింది.

ఆరోగ్యమే లక్ష్యంగా టీకాలు

- రజిని, జిల్లా వ్యాధినిరోదక టీకాల అధికారి

మిడ్జిల్: చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని జిల్లా వ్యాధినిరోదక టీకాల అధికారి రజిని పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రిపోర్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఐవో రజిని మాట్లాడుతూ 9నెలల నుంచి 15 సంవత్సరాల లోపు ఉన్న వారందరికి వ్యాక్సినేషన్‌ను తప్పక ఇప్పించాలన్నారు. డీఐవో వెంట హెల్త్ ఎజ్‌కేటర్ శ్రీనివాసులు, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

నలుగురికి షోకాజ్ నోటీసులు

జడ్చర్ల: మండలంలోని చెర్లపల్లి గ్రామంలో హరితహారం కార్యక్రమంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈజీఎస్ సిబ్బందికి గురువారం డీఆర్డీఏ పీడీ జగదీశ్వర్‌రెడ్డి షోకాజ్‌నోటీసులు జారీ చేసారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటాల్సిన మొక్కలను నిర్లక్ష్యంగా కుప్పగా పోసిన సంఘటనపై గురువారం ఆయన తనిఖీ చేసారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ జడ్చర్ల ఏపీవో గట్టయ్య, ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్‌లు, సీనియర్‌మేట్‌కు షోకాజ్‌నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

విద్యార్థుల తాగునీటికి చేయూత

జడ్చర్ల: మండలంలోని గంగాపురం జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు తాగునీరు కోసం వాటర్‌ట్యాంకును వాసవీక్లబ్, వాసవీ వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో బహుకరించారు. గురువారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో వాసవీక్లబ్ డిప్యూటీ గవర్నర్ కొత్ర శ్రీనివాస్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందచేశారు. బాదేపల్లి పట్టణంలోని విశ్వవికాస్ జూనియర్ కళాశాలలో ద్వితీయసంవత్సరం చదువుతున్న నిరుపేద విద్యార్థినీ గ్లోరికి విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహయం అందచేసారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఆనంద్‌స్వామి, కొండూరుశశికళ, మేడిశెట్టిరామకృష్ణ, ఆనంద్‌రాజ్, కండెకృష్ణ, విజయానంద్, సురేశ్, గణేష్, ఆగిరులక్ష్మయ్య, వేంకటేశ్, శిరీష, శాంత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మరో ఉద్యమానికి సిద్ధం

జడ్చర్ల: ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు జంగయ్య పిలుపునిచ్చారు. జడ్చర్లలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న రిలేదీక్షలలో గురువారం పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణ చేపడుతాయని ఎన్నికల సందర్భంలో హమీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన అనంతరం హమీలను తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధ కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వినోద్, భీంరాజ్, బిచ్యానాయక్, రవీందర్‌రెడ్డి, శ్రీశైలం, గణేష్, శివ, రవి, యాదయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌కార్డుల పంపిణీ

జడ్చర్ల: మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలోని ఈజీఎస్ కూలీలకు సంబంధించిన జాబ్‌కార్డులను గురువారం జడ్చర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మీ, జడ్పీటీసీ జయప్రద, ఎంపీటీసీ బాలవర్ధన్‌గౌడ్, ఎంపీడీఓ మున్నీల చేతుల మీదుగా ఫీల్డ్‌అసిస్టెంట్‌లకు పంపిణీ చేసారు. మండలంలోని ఈజీఎస్ కూలీలు కోరిన పనులతో పాటు కల్పించిన పనుల వివరాలు, చేసిన కూలీ దినాలను జాబ్‌కార్డులో నమోదు చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ గట్టయ్య, టీఏ విజయభాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

● ఇంటర్వ్యూ

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించాలి

- ఎంఈవో అనంతప్ప



నవాబ్‌పేట: ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు చదువు కోవా లని ఎంఈవో అనంతప్ప అన్నారు. గురువారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంట ర్వ్యూలో తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో విదార్థుల సంఖ్య తగ్గుతుందన్న ఆరోపణలున్నాయి నిజమే కదా?

ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గడం లేదు. పెరుగుతుంది. ప్రతి పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోంది.

ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నట్లు తెలిసింది?

ప్రతి ప్రభుత్వ పాఠశాలల మాదిరిగ ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు పాటించాలి. లేకపోతే చర్యలు తప్పవు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలి.

మధ్యాహ్నం బోజనం సక్రమంగా అమలవుతుందా?

మండలంలోని 93పాఠశాలలో 9వేల మంది విద్యార్థులకు మధ్యాహ్న బోజనం అందిస్తున్నాం. ప్రతి పాఠశాలలో ప్రభుత్వం సూచించిన మెను ప్రకారం బోజనం వడ్డిస్తున్నాం.

ఏకోపాధ్యాయ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది కదా?

ఏకోపాధ్యాయ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను నియమించాం. మారుమూల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంది. తల్లిదండ్రులకు పాఠశాలలో చేర్పించాలని అవగాహన కల్పిస్తున్నాం.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

నవాబ్‌పేట: ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య అందే అవకాశం ఉందని కళాశాల స్థాయిలో ప్రతి విద్యార్థి ప్రభుత్వ కళాశాలలో చేరాలని జిల్లా ఇంటర్మిడియట్ విద్యాధికారి శంకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని యన్మనగండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలను అకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలలు నిరుపేద విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఉపకార వేతనాలు, అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్, శంకర్, శేఖర్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న విలేకరికి పరామర్శ

జడ్చర్ల: హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతన్న జడ్చర్లకు చెందిన సీనియర్ విలేకరి మోయిజ్‌ను గురువారం టీటీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పరామర్శించారు. వారం రోజుల క్రితం గుండెపోటుతో నిమ్స్‌లో చికిత్స పొందుతన్న విలేకరి మోయిజ్‌ను కలిసి పరామర్శించారు. పరామర్శించిన వారిలో టీడీపీ నాయకులు కరాటే శ్రీను, నిజామ్, శ్రీను, వాజీద్ తదితరులున్నారు.

భూత్పూర్ ఎస్సైగా కృష్ణయ్య

భూత్పూర్: ఎస్సైగా కృష్ణయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన అశోక్ సస్పెండ్ కావడంతో ఇంతకాలం జిల్లా పోలీసు అధికారులు రెండవ ఎస్సైగా పనిచేస్తున్న అన్వర్‌హుస్సేన్ కు ఇంచార్జీ బాధ్యతలు అప్పజెప్పారు. మహబూబ్‌నగర్ టాస్క్‌ఫోర్స్‌లో ఎస్సైగా ఉన్న కృష్ణయ్య బదిలీపై ఇక్కడికి వచ్చారు.

ప్రభుత్వ నిర్లక్ష్యమే ఎస్సీ వర్గీకరణకు అడ్డంకి

● బీజేపీ రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఎగ్గని నర్సింములు

భూత్పూర్: ప్రభుత్వ నిర్లక్ష్యమే ఎస్సీ వర్గీకరణకు అడ్డంకిగా మారిందని బీజేపీ రాష్ట్ర ఓబీసీ సంఘం ఉపాధ్యక్షుడు ఎగ్గని నర్సింహులు ఆరోపించారు. గురువారం భూత్పూర్ తహసీల్దార్ కార్యాలయం దగ్గర గత 15 రోజుల నుంచి చేపట్టిన ఎమ్మార్పిఎస్ రిలే నిరహార దీక్షలకు ఆయన మద్దతు ప్రకటించారు. ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఎస్సీ వర్గీకరణను నాన్చి నాన్చి పొడగించుకుంటూ వచ్చారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక కూడ ఎస్సీ ఏ,బీ,సీ,డీ వర్గీకరణ చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరికి నిలువుటద్దంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అద్యక్షుడు అనుప నర్సింహులు, రాష్ట్ర నాయకులు సత్తయ్యగౌడ్, గాల్ రెడ్డి, రవీందర్, ఊశన్న, తమన్నగౌడ్, సత్తయ్య, అంజీ పాల్గొన్నారు.

వర్షపాతం తగ్గినా ఆశాజనకంగా పంటలు


చిన్నచింతకుంట శివారులో వరి నాట్లు వేస్తున్న మహిళలు

చిన్నచింతకుంట: మండలంలో ప్రస్తుతం వర్షాభావం తగ్గిన్నప్పటికి పంటలు మాత్రం ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. మండలంలో 138 మిల్లిమీటర్ల వర్షం గతంలో కురిసిన్నప్పటికి ఈ సారి 108 మిల్లి మీటర్లు మాత్రమే పడింది. మండలంలో 10వేల ఎకరాల పత్తి, 1200ల ఎకరాల ఆముదం, 8వేల ఎకరాల కంది, 2వేల ఎకరాల వరి, ఇంకా మొక్కజొన్న, జొన్న పంటల సాగుతో కలిపి మొత్తం 25వేల ఎకరాల్లో పంటలు సాగుచేశారు.

మొఖం చాటేసిన వర్షాలు

భూత్పూర్: ఈ సారి ఖరీఫ్‌లో అధికంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించడంతో రైతులు ఆనందించారు. మండలంలో ఈ సారి ఖరీఫ్ సాగులో గతంలో కంటే రెట్టింపు పంటలను సాగు చేశారు. ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న, వరి, వంటి పంటలను దాదాపు 3500 హెక్టార్లల్లో సాగుచేశారు. అయితే జూన్ మాసంలో చెదురు ముదురు వర్షాలతో విత్తనాలను విత్తుకున్నారు . జూలై నుంచి వర్షాలు సరిగా లేక పంటలు బాగా ఎదిగే దశలో విపరీతమైన ఎండలతో పంటలు ఎండిపోయి రైతులకు కన్నీటి కష్టాలను తెచ్చిపెట్టాయి. బోరుబావులు పూర్తిగా ఎండిపోయాయి.

చికెన్ వ్యర్థాలతో ప్రజల అవస్థలు

అడ్డాకుల: మండల కేంద్రంలో చికెన్ వ్యర్థాలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రంలో పదికిపైగా చికెన్ సెంటర్లు ఉన్నాయి. వాటిలో ప్రతి రోజు వందల కిలోల చికెన్ విక్రయాలు జరుగుతాయి. అయితే చికెన్ వ్యర్థాలను పోలీస్‌స్టేషన్ కు సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన పడవేస్తున్నారు. దీంతో దగ్గరలో ఉండే కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. కాస్తవర్షం కురుస్తే తీవ్ర దుర్గంధం అలుముకుంటుందని చికెన్ వ్యర్థాలను దూరంగా పడవేసే విధంగా చూడాలని పరిసర కాలనీవాసులు కోరుతున్నారు.

హరితహారాన్ని విజయవంతం చేద్దాం

● గ్రామ సభలో ఎంపీడీఓ నర్సింగరావు

అడ్డాకుల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంపీడీఓ నర్సింగరావు అన్నారు. గురువారం రాత్రిమండల పరిధిలోని కందూరు గ్రామంలో హరితహారంపై గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ గ్రామంలో 40వేల మొక్కలునాటే విధంగా ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు సాగుదామని అన్నారు. రైతులు పొలం గట్లపై మొక్కలు నాటుకోవడానికి ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కిషోర్, ఏపీయం అతహర్‌బేగం, సర్పంచ్ నాగిరెడ్డి, నాయకులు శ్రీకాంత్ , రమేష్‌గౌడ్, తిరుపతయ్యయాదవ్‌తో పాటు గ్రామస్థులు, అధికారులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో కోయిల్‌సాగర్

● పర్యవేక్షణ లేకపోవడంతో ప్రమాదకరంగా పరిసరాలు


శిథిలావస్థకు చేరిన మెట్లు, (ఇన్‌సెట్‌లో) వెలగని లైటు

దేవరకద్ర: జిల్లాలోని కోయిల్‌సాగర్ జలాశయానికి పర్యాటకుల సంఖ్య రోజు రోజుకీ పెరుగుతుంది. 2 నియోజకరవ్గంలోని గ్రామాలకు సాగు నీరు మహబూబ్‌నగర్ పట్టణానికి తాగునీటిని అందించే ప్రాజెక్టు అభివృద్ధికి నోచుకోవడం లేదు. పర్యవేక్షణ, కనీస రక్షణ చర్యలు లేకపోవడంతో పర్యాటకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాల విభజన జరిగిన తర్వాత పాలమూరు జిల్లాకు కోయిల్ సాగర్ ప్రాజెక్టు సాగు, తాగునీటికి ఆధారంగా మారింది. ప్రస్తుతం ప్రాజెక్టు 15 అడుగల నీటితో కళకళలాడుతుంది. ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరుగుతుండడంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలి వస్తున్నారు. జలాశయం వద్ద షటర్లపై ఏర్పాటు చేసిన దీపాలు కొన్నాళ్లుగా వెలగకపోవడంతో రాత్రివేళ పరిసరాల్లో అంధకారం నెలకొంటుంది. వర్షాలు కురుస్తూండడంతో ప్రాజెక్టు అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకులు ఆనకట్ట వద్ద బురదలో నడవాల్సిన పరిస్థితి నెలకొంది. ఆనకట్ట గోడకు రావిచెట్టు మొలవడంతో ఆనకట్టకు నెర్రలు వచ్చే ప్రమాదం ఉంది. షటర్ల వద్ద కూడ మొక్కలు వేపుగా పెరుగుతున్నాయి. జలాశయంలో దిగేందుకు ఏర్పాటు చేసిన మెట్లు శిథిలావస్థకు చేరటంతో కాలినడక ఇబ్బందిగా మారింది. పాలకులు అధికారులు స్పందించి ప్రాజెక్టు వద్ద నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పర్యాటకులు కోరుతున్నారు.

శివకుమార్ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చాడు

● సన్మాన సభలో వక్తలు
● శివకుమార్‌ను ఘనంగా సన్మానించిన శిష్యబృందం


శివకుమార్‌కు సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

అడ్డాకుల: శివకుమార్ ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చాడని పలువురు వక్తలు కొనియాడారు. మండల కేంద్రానికి చెందిన శివకుమార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ జూలై, 31న పదవీవిరమణ పొందాడు.గురువారం పాఠశాల ఆవరణలో తోటి ఉపాధ్యాయులు, శిష్యులు కలిసి సన్మాన సభ ఏర్పాటు చేశారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.రఘురాంరెడ్డి, నారాయణగౌడ్ సహా శివకుమార్ గురువులు, స్నేహితులు, తరలివచ్చారు. ఈసందర్భంగా శాలువలు, పూలమాలలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు శివకుమార్ నిస్వార్థ సేవలను కొనియాడారు. తాను చదువు చెప్పే పాఠశాలలోనే తన కుమారైలను చదివించి ఉపాధ్యాయ లోకానికి స్ఫూర్తిగా నిలిచాడని పలువురు కితాబిచ్చారు.

శివకుమార్ తాను సన్మానం పొందుతూనే విధి నిర్వాహణలో తోడ్పాటు అందించిన ప్రతి వ్యక్తిని పూలమాల, శాలువతో సన్మానించి అభినందించాడు. శివకుమార్ తన గురువులను సతీమణి శాంతకుమారితో కలిసి సన్మానించారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

దేవరకద్ర: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం రాష్ట్ర స్వయం సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశాన్ని కాపాడే బాధ్యత కూడ విద్యార్థులదేనన్నారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల విద్యార్థులు ఎమ్మెల్యేకు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రక్షా బంధ కార్యక్రమాన్ని అన్నిచెల్లెలు కన్నుల పండుగగా జరుపుకోవాలన్నారు.


ఎమ్మెల్యేకు రాఖీ కడుతున్న కళాశాల విద్యార్థులు

వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

చిన్నచింతకుంట: ప్రస్తుతం వర్షాకాలం కారణంగా వ్యాధులు సక్రమించే అవకాశముందని వాటిపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చిన్నచింతకుంట ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది కృష్ణయ్య, సుదర్శన్ గౌడ్‌లు తెలిపారు .గురువారం మండలంలోని అప్పంపల్లి జడ్పీడీహెచ్ ఎస్ పాఠశాలలోవిద్యార్థులకు వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధుల పట్ల విద్యార్థులు పూర్తి అవగాహన కలిగిఉండాలని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా భోజన సమయంలో చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. ఆరోగ్యవంతమైన జీవితంతోనే మనిషి మ నుగడ ఆధారపడి ఉంటుందన్నా రు. ఆరోగ్యమే మహాభాగ్యమన్న సూక్తిని విద్యార్థులు గుర్తుంచుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు వెంకటేశ్వరమ్మ, పద్మమ్మ, హెచ్ ఎం రాములు తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న కృష్ణయ్య

మినీ ఇంటర్వ్యూ

ఉపాధి హామీ పనులను వేగవంతం చేస్తాం

● ఏపీఓ భారతి



దేవరకద్ర: గ్రామాల్లో ఉపాధి హామీ పనులను వేగవంతం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఏపీఓ భారతి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా ఉపాధి కూలీలతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆంధ్రజ్యోతికి తెలిపారు.

మండలంలోని ఎన్ని గ్రామాల్లో పూర్తి స్థాయిలో మొక్కలు నాటారు?

మండలంలోని లక్ష్మిపల్లి గ్రామంలో 40వేల మొక్కలు నాటడం జరిగింది. మిగతా గ్రామాల్లో టార్గెట్ చేసేందుకు చర్యలు చేపడుతున్నాం.

హరితహారంలో భాగంగా నర్సరీల ద్వారా ఎన్ని మొక్కలు తీసుకున్నారు?

మండలంలో ఉన్న నర్సరీల నుంచి మొత్తం 1.50 లక్షలు మొక్కలు సరఫరా చేయడం జరిగింది.

ఉపాధి హామీ ద్వారా ఏయే పనులు చేపడుతున్నారు?

ప్రస్తుతం అన్ని గ్రామాల్లో కూలీలతో గుంతలు తీసేందుకు చర్యలు చేపడుతున్నాం

ఇప్పటి వరకు ఎన్ని గ్రామాల్లో మొక్కలు నాటారు?

మండలంలోని అన్ని గ్రామాల్లో ఇప్పటి వరకు 91వేల మొక్కలు నాటడం జరిగింది.

బాలల హక్కులను పరిరక్షించుదాం

ఖిల్లాఘనపురం: బాలల హక్కులను పరిరక్షించుదామని శ్రామిక వికాస కేంద్రం మండల కోఆర్డినేటర్ కృష్ణయ్య, క్లస్టర్ కోఆర్డినేటర్ కృష్ణమోహన్‌లు అన్నారు. గురువారం మండలంలోని వెంకటాంపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యక్రమంలో సర్పంచు రామాంజనేయులు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. బడికెళ్తున్న ప్రతి విద్యార్థి డ్రాప్ అవుట్ కాకుండా చూడాలని, బడిబయటి పిల్లలందరిని బడిలో చేర్పించాలన్నారు. పాఠశాలలో మరుగుదొడ్లకు తలుపులు లేక ఆడపిల్ల లు ఇబ్బందులకు గురవుతున్నారని తలుపులు ఏర్పాటు చేయాలని కోరారు. ఎంపీటీసీ మధన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.


సినిమా గైడ్



రాఘవేంద్ర : నిన్నుకోరి

కూరగాయల ధరలు

రూపాయల్లో..



పచ్చిమిర్చి	90	కాకరకాయ	40
టమాట	40	చౌవులకాయ	30
వంకాయ	30	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	10
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్టు23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కేసీఆర్ వైఫల్యాన్ని ఎండగడదాం

- ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి
- బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో పిలుపు

ఖిల్లాఘనపురం: సీఎం కేసీఆర్ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడదామని ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పద్మశాలి కల్యాణ మండపంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రం 106రకాల పథకాలను అమలులోకి తెస్తే వాటిని తామే చేస్తున్నట్లుగా టీఆర్‌ఎస్ నాయకులు చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను పార్టీ నాయకులు తీసుకోవాలన్నారు. రుణమాఫీ ఏకకాలంలో చేయకపోవడంతో రైతులు అప్పులు తీర్చలేని పరిస్థితిలో ఉన్నారని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు, డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఇలా కేసీఆర్ అన్నిహామీలు మాటలకే పరిమితం అయినట్లు చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో 12వందల మరణిస్తే 400 మంది విద్యార్థులకు పరిహారం ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు బీజేపీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాతీయ బీజేపీ కార్యవర్గ సభ్యులు రజిని, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నర్సింగ్‌రావు, కృష్ణ, సబిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగభూషణంగౌడ్, నారాయణ, మహిళ జిల్లా అధ్యక్షురాలు, కౌన్సిలర్లు, ఇతర మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి

నమ్మకద్రోహి కేసీఆర్

- పీసీసీ ఉపాధ్యక్షుడు, మల్లురవి

బాలానగర్: తెలంగాణ ప్రజల చిరకాల వాంచను మన్నించి ప్రత్యేక ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీపై కృతజ్ఞత భావం లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ లేనిపోని విమర్శలు చేస్తున్నారని పీసీసీ ఉపాధ్యక్షుడు, అధికార ప్రతినిధి మల్లురవి మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఏర్పాటుకు అన్ని విధాలుగా సహకరించి రాష్ట్రం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను పిశాచాలు అని విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రం ఏర్పడితే తాను సీఎంగా ఉండనని దళితున్ని సీఎంగా చేసి తాను తెలంగాణకు కాపలాకుక్కలా ఉంటానని పలుమార్లు ప్రకటించి చివరకు దళితులకు ద్రోహం చేసి ఆడినమాట తప్పిన అబద్ధాల కోరన్నారు. ప్రాజెక్టుల నిర్మాణానికి, అభివృద్ధి పనులకు కాంగ్రెస్ నాయకులు కోర్టుల్లో కేసు వేసి అడ్డుతగులుతున్నారని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ఉదండపూర్ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం కోసం పోరాటం చేస్తున్నామని, వారికి అండగా ప్రతిపక్షాలు ఉండడం కనీస ధర్మమన్నారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ సభ్యుల నియంతల పాలన సాగుతున్నదని పోలీసులు వారికి వంతపాడడం తగదని అన్నారు.

అపుడు ఉమ్మడి పాలకులు
ఇప్పుడు టీఆర్‌ఎస్సోళ్లు

- సమాంతర కాల్వలకు నీటి విడుదలపై ఆగ్రహం
- నెట్టెంపాడుకు నీరు వదలండి
- గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ

(ఆంధ్రజ్యోతి, గద్వాల): జూరాలకు వచ్చిన నీటిని స్థానిక అవసరాలు, రైతులకు ఇవ్వకుండా అధికార పార్టీ నాయకులు నీటి దొంగల్లా వ్యకహరిస్తున్నారని గద్వాల ఎమ్మెల్యే డీకే ఆరుణ ఆరోపించారు. సమాఖ్య రాష్ట్రంలో ఆనాడు ఆంధ్రోళ్లు నీటిని దోచుకవెళితే నేడు అధికార పార్టీ నాయకులే నీటిని దోచుకవెళుతున్నట్లు మండిపడ్డారు. గురువారం ఎమ్మెల్యే రైతులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి నెట్టెంపాడు నీటి విడుదలను పరిశీలించారు. నెట్టెంపాడు నుంచి రెండో పంపును ప్రారంభించాలని అధికారులను డిమాండ్ చేశారు. ప్రాజెక్టులోని నీటిని సమాంతర కాల్వలకు ఇచ్చేందుకు ఎవరు అనుమతి ఇచ్చారని అధికారులను నిలదీశారు. ఇరిగేషన్ అధికారులు అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారకూడదని హితవు పలికారు. ఆమెవెంట కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, సత్యారెడ్డి తదితరులు ఉన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కేసీఆర్..సీఎం స్థాయిని మరిచారు..

సీఎం కె.చంద్రశేఖర్‌రావు తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని..తిట్ల పురాణం చూసిన ప్రజలు నవ్వుకుంటున్నారని గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ ఆరోపించారు. గురువారం నెట్టెంపాడు ప్రాజెక్టును సందర్శించిన అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. కెసీఆర్‌కు కాంగ్రెస్ వాళ్లను తిట్టడం తప్పా మరొక పనిలేకుండా ఉందన్నారు.ప్రజల్లో టీఆర్‌ఎస్‌కు ఆదరణ తగ్గుతుందన్నారు.

నేడు వరలక్ష్మీ వ్రతం



నారాయణపేట: ఐశ్వర్య దాయినీ, కోరిన వరాలనెల్లా తీర్చే కొంగు బంగారం వరలక్ష్మీ. లక్ష్మీదేవికి ఇష్టమైన మాసం శ్రావణమాసం. ఈ సందర్భం గా వరలక్ష్మీ వ్రతాన్ని ముత్తైదువులు తమకు సకల సౌభాగ్యాలు కలగాలని ఈ మాసంలో రెండోశుక్రవారం లేక పౌర్ణిమ ముందువచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు.

వ్రతానికి ఎందుకింత ప్రాశాస్త్యం:

స్త్రీల కష్టాలు నుంచి విముక్తి కోసం పార్వతీదేవి ఆ పరమశివుడిని అడిగినప్పుడు ఆయన వరలక్ష్మీవ్రతం చేయాలన్నారు. అందుకే శ్రావణ మాసంలో వచ్చే ఈ వ్రతానికి ఇంతటి ప్రాధాన్యత కలదు.

పూజ ప్రత్యేకతలు:

వ్రతం రోజు లక్ష్మీదేవికి ఇష్టమైన నవ వంటకాలు వండి నైవేద్యం పెడతారు. లక్ష్మీదేవికి తామర గింజలతో చేసిన మాలను అలంకరిస్తారు. తామర మాలతో అమ్మవారి అష్టోత్తరాలను జపించి పూజిస్తారు. కొత్తగా పెళ్ళైన దంపతులు వరలక్ష్మీ వ్రతాన్ని ప్రత్యేకంగా ఆచరిస్తారు. అమ్మవారి ముందు ఉంచి పంచోపచారాలతో పూజించిన తామరను అనగా దారంను మహిళలు కట్టుకుంటారు. ఎవరెవరి శక్తిఅనుసారం దానాలు చేస్తారు. వ్రతం రోజు ఇతర ముత్తైదువులను పేరంటానికి పిలుస్తారు. వారి కాళ్లకు పసుపు, పారాణి పెడతారు. దీనివల్ల వారిలో ఉండే అహంభావం దూరమై ఒకరినొకరు గౌరవించుకునే తత్త్వం అలవడుతుంది. దీనివల్ల ఇరుగుపొరుగు మధ్య సత్సంబంధాలు ఏర్పడి స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుంది.

అక్కను చంపిన
తమ్ముడికి యావజ్జీవం

మహబూబ్‌నగర్ లీగల్ కంట్రిబ్యూటర్: నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూరు మండలం తిప్పారెడ్డిపల్లికి చెందిన నాగరాజు పరువుహత్య కేసులోని నిందితుడు. ఇతనికి యావజ్జీవ జైలుశిక్ష విధిస్తూ ఏడో అదనపు జిల్లా జడ్జి ప్రభాకర్ గురువారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. తిప్పారెడ్డిపల్లికి చెందిన జంగమ్మ, డిండి గ్రామానికి చెందిన పొలం శ్రీనివాస్‌లు 26ఏళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకు న్నా రు. ప్రేమపెళ్లి నచ్చని జంగమ్మ సోదరుడు నాగరాజు తరుచూ గొడవపడు తుం డేవాడు. వారు కొన్నాళ్లు హైద్రాబాద్‌లో తలదాచుకున్నారు. అనంతరం శ్రీనివాస్, జంగమ్మలు 6.02. 2014రోజు తిప్పారెడ్డి పల్లికి వచ్చారు. ఇదేఅదునుగా భావించిన నాగరాజు 07.02. 2014నాడు కత్తితో అక్క జంగమ్మ, అడ్డువచ్చిన తల్లిపుల్లమ్మ, శ్రీనివాస్‌పై విచక్షణ రహితంగా దాడిచేశాడు. ఈ ఘటనలో జంగమ్మ చనిపోగా పుల్లమ్మ, శ్రీనివాస్ గాయపడ్డారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పీపీ శ్రీవాణి 12మంది సాక్షులను ప్రవేశ పెట్టారు. ప్రాసిక్యూషన్ కథనంతో ఏకీభ వించిన న్యాయమూర్తి నిందితుడు నాగరాజుకు 15వేల జరిమానా.. యావజ్జీవ జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

పాముకాటుతో వ్యక్తి మృతి

ఊట్కూర్: పులిమామిడి గ్రామానికి చెందిన హాజప్ప(47)గురువారం పాముకాటుకు గురై చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. గ్రామంలోని కోటప్రాంతంలో నివసించే హజప్ప బుధవారంరాత్రి భోజనం చేసి ఇంటి ముందు నిద్రపోయాడు. తెల్లవారుజామున పడుకున్నచోటే కాలు కు పాముకాటు వేయడంతో కుటుంబ సభ్యులను లేపాడు. వారు చుట్టుపక్కల వారితో స్థానికంగా చికిత్స చేయించారు. అనంతరం గుడిగండ్ల గ్రామంలో నాటు వైద్యం చేయించారు. అయినా విషం పెరుగుతుండటంతో నారాయణపేట ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్సపొందుతూ మరణించాడు. మృతు డికి భార్య లక్ష్మితోపాటు ముగ్గురు మగ పిల్లలు ఒక ఆడపిల్ల ఉంది. భార్య లక్ష్మి ఫిర్యాదు కేసు నమోదు చేసినట్లు పోలీసు లు తెలిపారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ పెద్దలు కోరారు.

గుడెబల్లూరులో
వివాహిత ఆత్మహత్య

కృష్ణ: గుడెబల్లూర్ గ్రామానికి చెందిన శెట్టి ఉమాదేవి (23) గురువారం తెల్లవారుజామున తన నివాసంలో ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల కథనం మేరకు ఊట్కూర్‌కు చెందిన ఉమాదేవిని గుడెబల్లూర్ గ్రామానికి చెందిన శెట్టి బస్వరాజ్‌తో గత ఏడాది వివాహం జరిగింది. పెద్దలు ఇష్టంలేని పెళ్లి చేశారని స్వగ్రామానికి తిరిగి వచ్చింది. ఇటీవల పెద్దలు భార్యాభర్తల మధ్య రాజీ కుదిర్చి భర్త వద్దకు పంపారు. ఉదయం భర్త సొంత పొలానికి వెళ్లగా ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యానుకు చీరతో ఉరి వేసుకుంది. విషయం గుర్తించిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి వచ్చి మృతికిగల కారణాలు అడిగి తెలుసుకొని శవాన్ని పోస్టు మార్టం చేయించి కుటుంబీకులకు అప్పగించారు. ఈ విషయమై బాధిత కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ బి.రామకృష్ణ తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

కృష్ణ: మండలంలోని కున్సిలో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.2 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణం పనులను గురువారం సర్పంచ్ లక్ష్మమ్మ ప్రారంభించి మాట్లాడారు. 63 మీటర్లతో ఈ రోడ్డును వేయనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సప్ప, మాజీ సర్పంచ్ సోమశేఖర్ గౌడ్, రాజు, రసూల్, హన్మంతు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

మక్తల్: లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో గురువారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు అనుగొండ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, కార్యదర్శి బోయ రవి కుమార్, పాపిరెడ్డి, నర్సింహా గౌడ్, శివరాములు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

15వ రోజుకు చేరిన దీక్షలు

మక్తల్: మక్తల్ తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు గురువారంతో 15వ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గోలపల్లి నారాయణ, మహేష్, అర్జున్ రాజు, కర్రెం అంజీ, భీమన్న, కృష్ణయ్య, శంకరమ్మ, అబ్దుల్ రహీం, సయ్యద్ పాషా, ఇస్మాయిల్, పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం

● ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి

కోస్గి: పుట్టిన బిడ్డకు తల్లిపాలు అందిస్తే ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాలో ఆయన పాల్గొని మాట్లాడారు. గర్భిణి, బాలింతలకు పౌష్టికాహారం అందించడంతో పాలు సమృద్ధిగా లభిస్తాయన్నారు. బాలింతలను గుర్తించి వారికి పౌష్టికాహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ దోమరాజేశ్వర్ సూచించారు. అనంతరం మండలంలోని నాచారం, కడంపల్లి, గుండుమాల్, కోస్గి, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రా లను మాడల్ అంగన్‌వాడీలుగా గుర్తించి విద్యార్థులకు ఏకరూప దుస్తులను ఎంఈవో అంజలిదేవి అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలత నరేందర్, తహసీల్దార్ బాలచందర్‌రావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజ, రాధిక, అంగన్‌వాడీ టీచర్‌లు పుష్పలత, ప్రసన్న, రమాదేవి, నారాయణమ్మ, అనసూయ, చంద్రకళ, చిట్టెమ్మ, అరుణమ్మ, గౌరమ్మ, వెంకటమ్మ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

3వ రోజుకు చేరిన రిలే దీక్షలు

నర్వ: ఏబీసీడీ వర్గీకరణ సాధన బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలనే డిమాండ్‌తో నర్వ తహసీల్దార్ కార్యలయం ముందు చేపట్టిన ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు గురువారం మూడో రోజుకు చేరుకున్నాయి. వీరి దీక్షలకు జిల్లా బీజేపీ నాయకులు పెద్దింటి ఆంజనేయులు, మండల అధ్యక్షుడు సత్యం సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్, శ్రీనివాస్, రమేష్, రాజు, లింగన్న, చంద్రశేఖర్, పాండు పాల్గొన్నారు.

పన్నులు వసూలు చేయాలి

నర్వ: మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్నులు, నల్లా పన్నులు వసూలు చేయాలని ఎంపీడీవో రాఘవ కోరారు. గురువారం మండల పరిషత్ లో కార్యదర్శులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో హరితహారం వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి వెంటనే బిల్లులు చెల్లించి నూతనంగా నిర్మించుకునే వారి దర ఖాస్తులను స్వీకరించాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఈవోపీఆర్డీ పాండు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఐదు గొర్రెలు మృతి

ఊట్కూర్: మండలంలోని నిలుగుర్తిలో గురువారం సాయంత్రం విద్యుదాఘాతంతో ఐదు గొర్రెలు మృతి చెందాయి. నిలుగుర్తికి చెందిన అంజప్ప అనే గొర్రెలకాపరి తన గొర్రెలను ఊరి చివర ఉన్న పొలాల్లో మేపుతుండగా సాయంత్రం చినుకులు రావడంతో కొత్తకాలనీలో ఆపుకున్నాడు. గొర్రెలు విద్యుత్ పోల్ చుట్టు నిలబడగా ఒక్క సారిగా విద్యుత్ పోల్‌కు షాక్ రావడంతో ఐదు గొర్రెలు అక్కడిక్కడే మృతి చెందాయి. వీటి విలువ ముప్పై వేలు ఉంటుందని అంజప్ప అన్నారు. ఈ విషయాన్ని విద్యుత్, పశువైద్య అదికారులకు సమాచారం ఇవ్వగా శుక్రవారం వస్తామని చెప్పినట్లు వివరించారు

ఒక్కసారన్నా.. వచ్చిపోవే వానమ్మా..



వర్షాలు లేక ఎండిపోతున్న జొన్న పంట

- ఎండుతున్న పంటలు
- ఆందోళనలో రైతులు
- పంటలేశాక ముఖం చేటేసిన వరుణుడు

కోస్గి: వర్షాధార పంటలు సాగు చేస్తున్న రైతులు వరుణుడు ముఖం చాటేయడంతో పంటలపై ఆశలు వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభంలో వరుణుడు మురిపించడంతో రైతులు వర్షాధార పంటలు వేశారు. ప్రస్తుతం వర్షాల జాడే లేకపోడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు ఎన్నో ఆశలతో కంది, జొన్న, మొక్కజొన్న, పెసర, వరి, పత్తి తదితర పంటలను సాగు చేశారు. మండలంలో 12వేల ఎకరాల్లో కంది, 2500 ఎకరాల్లో జొన్న, 2500 ఎకరాల్లో వరి, 2200 ఎకరాల్లో మొక్కజొన్న, 1000 ఎకరాల్లో పెసర, 1000 ఎకరాల్లో పత్తి పంటలను రైతులు సాగు చేశారు. వర్షాలు సరైన సమయంలో కురవకపోవడంతో పంట న్నీ ఎండిపోయే దశలో ఉన్నాయని రైతులు లబోది బోమంటున్నారు. పరిస్థితి



ఎండిపోతున్న కంది పంట

ఇలాగే ఉంటే మరో వారం రోజుల్లో పంటలు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం నెలకొంటుందని పలు వురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పంటలు దక్కే పరిస్థితి లేదు

జొన్న, కంది పంటలను సాగు చేశాం. వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంత పంటల ఎదుగుదల లేక ఎండుముఖం పట్టాయి. మరోవారం ఇలాగే ఉంటే పంటలు పర్తిగా ఎండిపోతాయి. వరుణుడు కరుణిస్తేనే పంటలు చేతికి అందే అవకాశం ఉంటుంది.



వెంకట్రాములు, రైతు, కోస్గి

నీటి కోసం కర్ణాటకకు రైతులు

కృష్ణ: భీమా నదిలో దిగువన నీరులేక పోవడంతో మండలంలోని తంగిడిగి, సూకూర్ లింగంపల్లి, కుసుమూర్తి తదితర గ్రామాల రైతులు గురువారం సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ కర్ణాటకలోని యాద్గీర్ జిల్లాకు తరలివెళ్లారు. ఆంధ్రజ్యోతితో రైతులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని సూకూర్ లింగంపల్లి నుంచి పది కిలోమీటర్ల భీమా నది ప్రవహిస్తుందన్నారు. ఈ పరివాహాక ప్రాంతం తంగిడిగి ఎత్తిపోతల, ప్రైవేటుగా 2వేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తున్నారనీ, పంటలు వేసి రెండు నెలలు కావస్తున్న భీమా నదికి నీరురాకపోవడంతో కర్ణాటకలోని గూడురు, కందెఅల్లీ, యాద్గీర్‌లో భీమా నదిపై రోడ్డుకం బ్యారేజీలు నిర్మించి నీటిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కాగా కర్ణాటక రాష్ట్ర ప్రవాసో ద్యమ శాఖా మంత్రి ప్రియాంక ఖర్గే యాద్గీర్‌కు వస్తున్నారని ఆయా గ్రామ రైతులు ఆమెను కలిసి భీమా నదికి నీటిని విడుదల చేయించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆమెను కోరనున్నట్లు రైతులు పేర్కొన్నారు. యాద్గీర్‌కు తరలివెళ్లిన వారిలో రైతులు శివరాజ్ పాటిల్, చెన్నప్పగౌడ, మారెప్ప, చాంద్‌పాషా, సంతోష్‌తో పాటు 200 మంది రైతులు ప్రత్యేక వాహనాల్లో యాద్గీర్‌కు తరలివెళ్లారు.

సౌదీ నుంచి స్వగ్రామానికి మృతదేహం

కోస్గి రూరల్: సౌదీలో గుండె పోటుతో మరణించిన మహబూబ్‌నగర్ జిల్లా కోస్గి మండల పరిధిలోని పోలేపల్లి అనుసంధాన పల్లేగడ్డకు చెందిన తుడ్కలి మలయ్య (40) మృతదేహం స్వగ్రామానికి చేరింది. 2014లో సౌదీలోని దమ్మామ్‌కు జీవనోపాధికి వెళ్లిన మల్లయ్య ఇటీవలే సెలువులపై వచ్చి తిరిగి వెళ్ళాడు. గత నెల 13 తేదీన సాయంత్రం 4 గంటలకు మల్లయ్య మృతి చెందినట్లు తోటి కూలీలు ఫోన్ ద్వారా భార్య శ్యామలమ్మకు సమాచారం ఇచ్చారు. మరుసటి రోజు శ్యామలమ్మ ఆచూకీ తెలపాలనీ, తన భర్త స్వగ్రామానికి చేరేలా చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ రోనాల్డ్ రోస్‌కు వినతి పత్రం ఇచ్చారు. 23 రోజుల తర్వాత మల్లయ్య మృతదేహం ఇండియాకు చేరుకుంది. శవపేటిక హైదారాబాద్ ఏర్ పోర్ట్ నుంచి మహబూబ్‌నగర్ జిల్లా వరకు తెలంగాణ ఎన్నారై విభాగం వారు ఉచితంగా అంబులెన్స్ సౌకర్యం కల్పించారు.

ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన గిరిజనులు

మద్దూర్: మండలంలోని తండాల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ గురువారం ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ మోహన్ గాంధీ నాయక్‌ను గిరిజనులు కలిశారు. మండల ఎస్టీ సంఘం నాయకుడు అనీల్ నాయక్ ఆధ్వర్యలో మండలంలో ఎస్టీ గురుకుల పాఠశాల మంజూరు చేయాలని, తాండాలకు బీటీ రోడ్డు సౌకర్యం కోరినట్లు వారు తెలిపారు. దీనికి చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు గోపాల్, బిచ్చప్ప చైర్మన్ ను కల్సిన వారిలో ఉన్నారు.

మహా యజ్ఞం నిర్వహణ

ఊట్కూర్: శ్రావణ మాసం సందర్భంగా మండల కేంద్రంలోని అంభభవాని మాత ఆలయంలో గురువారం గాయత్రి మహాయజ్ఞం నిర్వహించారు. ఈ యజ్ఞాన్ని క్షత్రీయ సమాజ్‌కు చెందిన అశోక్ దంపతులు కూర్చొని ఆర్యసమాజ్ ప్రధాన్ కనకప్ప ఆర్య సమక్షంలో యజ్ఞం జరిపించారు. వరాలు కురిసి అందరు సుఖసం తోషాలతో ఉండాలని యజ్ఞం ద్వార భగవంతున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రీ సమాజ్ అధ్యక్షుడు సుభాష్‌రావ్, సభ్యులు చందులాల్, వినాయక్‌రావ్, బాలరాజ్ ఆర్యా, ప్రజలు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కోసం వినతి

ఊట్కూర్: మండలంలోని నిలుగుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని తిమ్మ రెడ్డి పల్లి తాండను గ్రామపంచాయతిగా మార్చాలని గురువారం తాండ వాసులు తహసీల్దార్ తిరుపతయ్యకు వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వ ఆదేశాలనుసారం తాండలో తొమ్మిది వందల జనాభ ఇందులో ఐదువందల యాభై ఓటర్లు ఉన్నారని తెలిపారు. పంచాయతీగా మార్చ డానికి అన్ని అర్హతలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిలుగుర్తి ఉపసర్పంచ్ తిరు ఎతినాయక్, తాండ వాసులు రమేశ్‌నాయక్, శంకర్‌నాయక్, చంద్రునాయక్, సిప్యినాయక్, భిక్యానాయక్ పాల్గొన్నారు.

రుబెల్లా టీకాపై అవగాహన

కోస్గి: అపరిశుభ్రతతోనే అంటు వ్యాధులు ఇతరులకు సోకుతాయని గుండుమాల్ పీహెచ్‌సీ వైద్యులు శ్రీశైలం అన్నారు. గురువారం మండలపరిధిలోని ముశ్రీఫ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మీజిల్స్ రుబెల్లాపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. పాఠశాల ఇంచార్జ్ హెచ్‌ఎం సిద్ధిరాములు,సూపర్‌వైజర్ రాంచందర్, ఏఎన్‌ఎంలు చంద్రకళ, లక్ష్మీ, మాధవి పాల్గొన్నారు.

● ఇంటర్వ్యూ

గ్రామభివృద్ధికి కృషి

● సర్పంచ్ దమోదర్ రెడ్డి



కోస్గి రూరల్: హన్మన్ పల్లి గ్రామభివృద్ధే ధ్యేయమని సర్పంచ్ దామోధర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన ఆంధ్ర జ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

నాలుగు సంవత్సరాల్లో గ్రామభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టారు?

గ్రామంలోని తాగు నీటి సమస్య, డ్రైనేజిలు, మురికి కాల్వల నిర్మణం పనులను నిర్వహించాం.

ఎలాంటి పోటి లేకుండా ఎకగ్రీవంగా ఎన్నికైయ్యారు కదా? ప్రభుత్వం నుంచి గ్రామనికి ఎమైన నిధులు వచ్చాయా ?

రూ.9 లక్షలు వచ్చాయి. ఈ డబ్బును గ్రామాభివృద్ధికి వినియోగిస్తాం.

మిషన్ భగీరథ పనులను తిరస్కరించాలని ఎందుకు తిర్మాణం చేశారు?

గ్రామంలో 980 జనాభా ఉందని రికార్డయింది. కానీ 1613 జనాభా ఉంది దీంతో నీటి సమర్ధత తగ్గించారు. జనాబా ప్రకారం నీటి కెపాసిటిని పెంచాలని ఆర్‌డబ్లూఎస్ ఎఈ దృష్టికి తీసుకెళ్లాం.

గ్రామంలో డాపింగ్ యార్డు నిర్మణం పూర్తయ్యిందా ?

డంపింగ్ యార్డు మంజురైయ్యింది . వాటి పసులు కూడా పూర్తయ్యాయి.

సినిమా గైడ్

మక్తల్
వెంకటరమణ: డీజే దువ్వాడ జగన్నాథమ్
రాఘవేంద్ర : దంగల్
మద్దూర్
సత్యనారాయణ : ఫిదా
కోస్గి
శ్రీలక్ష్మి : గౌతమ్‌నంద

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

పెంట్లవెల్లి: మండలకేంద్రంలో వెలసిన సాయిబాబాకు గురువారం ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావ డంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. చివరిగా భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు కొందరు మొక్కులు చెల్లించారు.



వెంకటేశ్వర: గౌతంనంద
సత్యసాయి : ఫిదా

హామీలను తక్షణం అమలు చేయాలి

● టీమాస్ పోరం నాయకుడు డి.ఈశ్వర్

కొల్లాపూర్ రూరల్: రాష్ట్రంలోని పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ టీమాస్ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయంలోని ఆర్ఐకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీమాస్ పోరం నాయకుడు డి.ఈశ్వర్ మాట్లాడారు. సామాజిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవస్తున్నట్లు చెప్పారు. ప్రజా సమస్యలను తక్షణం పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టంలో లోపాలను సరిచేయాలన్నారు. బీసీ, మైనార్టీ సబ్ ప్లాన్ లను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎంబీసీ కార్పోరేషన్ కు విధివిధానాలను రూపొందించాలన్నారు. అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని.. కేజీ నుండి పీజీ వరకు ఉచిత ఉద్య అందించడంతో పాటు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, రాముడు, ముధు, బస్వలింగం, లక్ష్మన్ , పరమేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో..

ఎన్నికల ముందు ఇచ్చి హామాలను అమలు చేయాలని టీమాస్ పోరం నాయకులు కురుమ్మయ్య డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో తహసిల్ధార్ కార్యాలయంలో ఆర్ఐకి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. అధికారంలోకి రాక ముందు దళితులకు మూడు ఎకరాల భూమిని పంపిణీ చేస్తాం అని చెప్పి నామమాత్రంగానే పంపిణీ చేసి చేతులు దులుపుకోవడం విచారకరం అన్నారు. రైతులకు ఎరువుల ఎకరాలకు రూ.4వేలు ఇస్తాం అన్న హామీ అమలుకు నోచుకోలేదన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

పెద్దకొత్తపల్లి: ఫర్టిలైజర్ షాపుల్లో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని కల్వకుర్తి ఏడీఏ శ్రీనావస్‌రాజ్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాప్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాలు ఎరువులను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన వాటినే విక్రయించాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించడం వల్ల రైతులు నష్టపోతారని చెప్పారు. కొన్ని షాపులకు బోర్డులు లేకపోవడంతో ఆయన షాప్ వాళ్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం షాప్‌లను కొనసాగిం చాలన్నారు. పరీక్షల నిమిత్తం కొన్ని మందులను తీసుకవెళ్లారు. ఏడీఏ వెంట ఏవో మధు శేఖర్ పాల్గొన్నారు.



తనిఖీ చేస్తున్న ఏడీఏ శ్రీనివాస్ రాజ్

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

కోడేరు: మండలంలోని నిరుద్యోగ యువతీయువకులు 2016 -17 సంవత్సరం ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం నేటినుండి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రాములు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం మండలానికి 39 యూనిట్లు మంజూరైనట్లు చెప్పారు. వీటిలో కోడేరు ఆంధ్రబ్యాంకు 4 యూనిట్లు, కల్వకోల్ ఏపీజీవీబీ బ్యాంకు 3 యూనిట్లు, కోడేరు ఏపీజీవీబీ 8, రేమద్దుల ఏపీజీవీబీ 7 యూనిట్లు, సింగోటం ఏపీవీజీవీబీకి 10 యూనిట్లు వచ్చాయన్నారు. ఈ నెల 15వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

రెండోరోజూ కొనసాగిన ఎస్‌పీఎం కార్మికుల సమ్మె

కొల్లాపూర్ రూరల్: విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరి కార్మికుల సమ్మెల రెండోరోజుకు చేరుకుంది. గురువారం కొల్లాపూర్ సబ్‌స్టేషన్ ఆవరణలో జరిగిన సమ్మెకు 327 యూనియన్ రాష్ట్ర నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరీ కార్మికుల నాయకులు రామకృష్ణ మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ట్రాన్స్‌ఫార్మర్ల రీపేరి కార్మికులు, మీటర్ రీడర్స్ కార్మికులు, క్యాష్ రెవెన్యూ కార్మికులకు రూ.4వేలకు మించి జీతాలు లేవన్నారు. జీతం పెంచి ఈఎఫ్ఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వచ్చింది తాము కూడా రెగ్యులర్ అవుతామనే ఆనందంలో కార్మికులు ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో బాలరాజు, శివకుమార్, కురుమయ్య, వజీద్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సన్నగిల్లిన ఆశలు

● వర్షంపై ఆధారపడ్డ రైతులకు ఈ ఏడాది మొండిచేయి
● ఎండుతున్న పైర్లు
● ఆందోళనలో అన్నదాతలు

కొల్లాపూర్: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో రైతులు వేసిన పంటలకు సకాలంలో వర్షాలు కురవక పోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. మండల పరిధిలోని నల్లమల గ్రామాలైన మొలచింతలపల్లి, నార్లాపూర్, ముక్కిడిగుండం గ్రామాల్లో సాగు నీటివసతి లేదు. ఇక్కడి రైతులు అంతా వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తారు. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో వరి, మొక్కజోన్న, కందుల పంటలు అంతంత మాత్రంగానే మొలకెత్తాయి. మరో వారంరోజులలోపు వర్షాలు లేకపోతే ఖరీఫ్‌లో రైతుల ఆశలు ఆడిఆశలుగానే మిగిలిపోతాయని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

పెద్దకొత్తపల్లిలో..

మండలంలో 11వేల 209 హెక్టర్లలో మొక్కజోన్న, 322 హెక్టర్లలో వరి, 209 హెక్టర్లల్లో ఆముదం, 266 హెక్టర్లల్లో కంది, 50 హెక్టర్లల్లో వేరుశనగ, 260 హెక్టర్లల్లో జోన్న సాగు చేశారు. వేలాది రూపాయాలు పెట్టుబడులకు అప్పులు తెచ్చాం. ఇపుడు వడ్డీలు పెరిగిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కోడేరులో..

మండలంలో వరిని 925 ఎకరాలు, రాగి 183 ఎకరాలు, జోన్న 270, మొక్కజోన్న 8565 ఎకరాలల్లో, కంది 1825 ఎకరాలు, వేరుశనగ 485 మొత్తం 12253 ఎకరాలల్లో రైతులు పంటలు సాగు చేశారు.



పెద్దకొత్తపల్లిలో ఎండిన మొక్కజొన్న పైరు

పెంట్లవెల్లిలో

మండల పరిధిలో 906 ఎకరాలల్లో మొక్కజోన్న, 1129 ఎకరాల్లో కంది, 450 ఎకరాలల్లో వేరుశనగ, 213 ఎకరాలల్లో కొర్రలు, 57 ఎకరాలల్లో మినుములు తదితర పంటలు సాగు చేశారు.

స్ప్రింక్లర్లను పంపిణీ చేయాలి

పెంట్లవెల్లి : రైతులకు సబ్సిడీపై స్ప్రింక్లర్ల పైపులు పంపిణీ చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు డిష్ శేఖర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు వేసిన పంటలను కాపాడుకునేందుకు బోరుబావుల ద్వారా నీటిని సరఫరా చేద్దామంటే స్పింకర్ల పైపులు లేక పంటలను ఎండిపోతున్నాయని వాపోయారు. అధికారులు రైతులకు స్పింకర్ల పైపులను పంపిణీ చేస్తామన్న మాటలు నీటి మూటలే అవుతున్నాయని మండిపడ్డారు.

హక్కుల సాధనకు ఉద్యమిస్తాం

● గీత కార్మికులకు శాశ్వత లైసెన్స్ ఇవ్వాలి
● గౌడ సంఘం జిల్లా కార్యదర్శి సుదర్శన్ గౌడ్

కొల్లాపూర్: గీత కార్మికుల హక్కుల సాధనకు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆ సంఘం జిల్లా కార్యదర్శి సుదర్శన్ గౌడ్ చెప్పారు. గురువారం కొల్లాపూర్ పట్టణంలోని ఆర్‌అండ్‌బీ ఆతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. గీత కార్మికులకు శాశ్వత లైసెన్స్‌లు ఇవ్వాలని, ఈత చెట్లు పెంచేందుకు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలపై చర్చించేందుకు శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలో ఉదయం 11 గంటలకు గౌడ సంఘం మండల సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గౌడ సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ వస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోవింద్, మండల కార్యదర్శి శివన్న గౌడ్, రామన్ గౌడ్, భాస్కర్ గౌడ్, రాజేందర్ గౌడ్, ఈశ్వరయ్య గౌడ్ పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

● ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మస్తాన్ మాదిగ

కోడేరు: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మస్తాన్ మాదిగ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ రీలే దీక్షలు 11వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాంత్రీయ పార్టీల నుంచి జాతీయ పార్టీల వరకు అందరూ వర్గీకరణకు అనుకూలం అంటునే దాన్ని చేయించడంలో విఫలం అవుతున్నారని మండిపడ్డారు. వర్గీకరణకు వ్యతిరేకంగా ఉన్న పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతామన్నారు. తెలంగాణ ఉద్యమంలో మాదిగ విద్యార్థుల పాత్ర కీలకం అన్నారు. పార్లమెం ట్ సమావేశంలో వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించకపోతే ఆందోళనలను ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు దేవేంద్రం తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని బుడగజంగాల మండల అధ్యక్షుడు మల్లికార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 23 ఏళ్లుగా పోరాటం చేస్తున్న ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు. వర్గీకరణ కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఒత్తిడి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కృష్ణయ్య పాల్గొన్నారు.

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	: 9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్స్‌కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	: 5000
కందులు	: 5050
వరి(1010రకం)	: 1450
మొక్కజొన్న	: 1410

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

సాతాపూర్ అభివృద్ధే ధ్యేయం

● సర్పంచ్ రాముడు



పెద్దకొత్తపల్లి: సాతాపూర్ గ్రామ ప్రజలు తనపై నమ్మకం ఉంచి సర్పంచ్ గా గెలిపించినందుకు వారి కి అందుబాటులో ఉంటానన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సర్పంచ్ రాముడు గురువారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

గ్రామాభివృద్ధికి చర్యలు తీసుకున్నారా?

గ్రామంలో తాగునీటి సమస్యలను తీర్చేందుకు రూ.2.50లక్షలతో ఐదు బోర్లు వేశాం. సరఫరాకు నాలుగు మినీ వాటర్ ట్యాంకర్ల ఏర్పాటు చేశాం. రూ.3లక్షల పైప్‌లైన్ నిర్మాణం. రూ.8లక్షలతో సైడ్ డ్రైనేజీ నిర్మాణం. ఎస్సీ, బీసీ కాలనీల్లో అంతర్గత రోడ్లు ఏర్పాటు చేశాం. రూ.13 లక్షలతో గ్రామ పంచాయతీ నిర్మానానికి కృషి చేస్తున్నాం.

మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి అయిందా?

గ్రామంలో మొదటివిడతగా 200మంది లబ్ధిదారులు మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. అందులో 60 మందికి మాత్రమే ఉపాధి హామీ పథకం ద్వారా బిల్లు చెల్లించాం. మిగిలిన వారికి బిల్లులు అందకపోవడంతో ముందుకు రావడం లేదు.

గ్రామంలో వీధి లైట్లు ఏర్పాటు చేశారా?

గ్రామంలోని ప్రధాన కూడళ్లలో వీధి దీపాలు.. ప్రతి కాలనీకి విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశాం. గ్రామంలో 70శాతం ఇంటి పన్నులు వసూలు చేశాం. రూ.2.50లక్షలతో గ్రామ పంచాయతీలో జమ చేశాం.

‘పేపర్‌లీకేజీపై న్యాయవిచారణ జరిపించాలి’

పాలమూరు: పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో గురువారం పీహెచX డీ, ఎంపీల్ పరీక్ష పేపర్-1 లీకేజీపై ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.సురేష్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లీకేజీకి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ దుకాణం బంద్

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్: రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధిసంక్షేమ పథకాలతో ప్రతి పక్షాలకు భయం పుట్టుకుందని, వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాల దుకాణం బంద్ అవుతుందని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ దిక్కుతోచని స్థితిలో పడిందని, అందుకే ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నదని దుయ్యబట్టారు. తెలంగాణలో ఏ పనిచేయాన్నా ప్రతిపక్షాలు అడ్డపడుతన్నాయని, ప్రాజెక్ట్‌లను అడ్డు ఉంటే ఆ పార్టీలకు పుట్టగతులుండ వ న్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాల ప్రజల్లో భరోసా కనిపిస్తున్నదని, అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చేలా ముఖ్యమంత్రి తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రతిపక్షాలకు మతి పోతోందన్నారు. టీఆంర్ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పాలనను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ ఇలాంటి విమర్శలు చేస్తున్నదన్నారు. నాయకులు సుధీప్‌రెడ్డి, నవీనX రాజ్, శివ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బినామీలపై చర్యలు తీసుకోండి

- అద్దె వాహనాలు నడిపేందుకు ఆయా శాఖల్లో నిరుద్యోగులకు అవకాశం ఇవ్వండి
- కలెక్టర్‌ను కోరిన సంఘం సభ్యులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్: బినామీ పేర్లపై అద్దె వాహనాలు నడుపుతున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ అద్దె వాహనదారుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ నాయకులు కోరారు. గురువారం కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌ను కలిసి ఆయా ప్రభుత్వ అధికారులపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్వామా కార్యాలయంలో ఏపీడీ ఆర్‌డబ్ల్యూఎస్, సోసియల్ వెల్ఫేర్ ఈడీ, జీఎం ఇండస్ట్రియల్, పంచాయతీరాజ్ నారాయణపేట ఈఈ, డిప్యూటీ ఈఈ, జడ్చర్ల పంచాయతీరాజ్, రాజాపూర్ పంచాయతీరాజ్ డిప్యూటి, ఆర్‌డబ్ల్యూఎస్ జడ్చర్ల, క్వాలిటీ కంట్రోల్ ఈఈ, డిప్యూటీ ఈఈ, డీఆర్‌డీఏ డీపీఎం, మహబూబ్‌నగర్ డిప్యూటీ ఆర్‌డబ్ల్యూఎస్, మిషనX భగీరథ డిప్యూటీ, మెప్మా పీడీ హౌజింగ్ పీడీ, ఎంఆర్‌ఓలు, మరికల్ డిప్యూటి తదితర అధికారులు బినామీ పేర్లతో వాహనాలను పెట్టుకొని వారే బిల్లు తీసుకుంటున్నారన్నారు. ఈ విధానాన్ని రద్దు చేసి నిరుద్యోగులకు, అద్దె వాహనదారులకు అవకాశం ఇప్పించాలని మొరపెట్టుకున్నారు. సంబంధిత అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తెలంగాణ అద్దె వాహనదారుల సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను కలెక్టర్ రొనాల్డ్‌రోస్ చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు.కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్‌ఖాదర్, చైర్మనX రాజశేఖర్, ఉపాధ్యక్షుడు బండర్ నరేష్ , సభ్యులు ప్రవీణ్, రమేష్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శనX గౌడ్, చెన్నయ్య, గోపీ పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి : డీఈఓ

మహబూబ్‌నగర్ క్రీడలు: విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలని డీఈఓ సోమిరెడ్డి సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్‌లో స్కూల్‌గేమ్స్ ఫెడరేషనX ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్ పోటీలకు సంబంధించి అండర్ -14, 17 బాలబాలికలకు ఎంపికలు నిర్వహించారు.

కార్యక్రమానికి డీఈ ఓ సోమిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసు కున్నారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో మంచి ప్రతిభ కనబర్చాలని సూచించారు. కార్యక్రమంలో డీవైఎస్ఓ సత్యవాణి, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ హన్మంతుగౌడ్, వ్యాయామ ఉపాధ్యా యులు నిరంజనX రావు, మెర్సీ శైలజ, బాలరాజు, శంకర్, జగనX మోహనX గౌడ్, రాజవర్ధనX రెడ్డి, నిరంజనX , తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమానికి కృషి

- టీఆర్ఎస్‌వీ సభలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

రాజేంద్రనగర్: విద్యార్థుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని క్రౌనX గార్డెనX లో టీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో విద్యార్థి చైతన్య సదస్సు నిర్వహించారు. టీఆర్ఎస్ఎస్‌వి జిల్లా ఇనX చార్జి సుధీప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్రఅధ్యక్షుడు గెల్లు శ్రీనివాసులు, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా ర్థుల సంక్షేమం దృష్ట్యా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ వేతనాలు విడుదల చేయించిందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థి లోకానికి టీఆర్ ఎస్‌వీ అండగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ అన్నారు.విద్యార్థులు పూర్తి మద్దతివ్వాలని కోరారు. అంతకుముందు ఎమ్మెల్యే విద్యార్థులతో బైక్‌ర్యాలీలో పాల్గొన్నారు.

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌కు విద్యార్థినులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మనX రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సనX రాధ, మార్కెట్ కమిటీ చైర్మనX రాజేశ్వర్, టీఆర్ఎస్‌వి నేతలు నవీనX రాజ్, విజయ్, హరినాథ్, అజయ్, శివ, మేగ్యా, ప్రణయ్, చందు, అఖిల్, ప్రమోద్, ఎనX టీఆర్ డిగ్రీ కళాశాల అధ్యక్షురాలు ఊర్మిళ, ప్రధన కార్యదర్శి దివ్య తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు సభ్యత్వాలు ఇస్తున్న ఎమ్మెల్యే

ఘనంగా పాండురంగారెడ్డి జన్మదిన వేడుకలు

క్లాక్‌టవర్: బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఎస్.పాండురంగా రెడ్డి 47వ జన్మదిన వేడుకలను గురువారం పార్టీజిల్లా కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌కట్‌చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం కార్యకర్తలతో పాటు ఆయన ఏనుగొండలోని అనాథ ఆశ్రమ పాఠశాలల విద్యార్థు లకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా ఎస్‌బీ హెచX న్యూటౌనX ప్రాంతంలోని పేదలకు సుమారు 200 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ నాయకులు దేవరాజ్, అంజనX కుమార్, శివనాయక్, చిన్నయోగి, నారాయణ, పోతుల రాజేందర్‌రెడ్డి, సంపతX , శివ, లక్ష్మీకాంతX , జామ్‌శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న పాండురంగారెడ్డి

‘విద్యార్థులకు చదవడం, రాయడం నేర్పించాలి’

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: విద్యార్థులకు చదవడం రాయడం నేర్పించాలని, చతుర్విద ప్రక్రియలు వచ్చేలా చూడాలని డీఈఓ సోమిరెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. కోయిలకొండ మండల పరిధిలోని దమ్మయ్యపల్లి జెడ్పీహెచX ఎస్, పార్‌పల్లి పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులచే నేరుగా అక్షరాలు రాయించారు. మరికొందరిచే చదివించి వారిలోని నైపుణ్యాలను పరిశీలించారు. డీఈఓ పాఠశాలల్లో అమలు చేస్తున్న చతుర్విద ప్రక్రియపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచX ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సారా వృత్తి మానిన కుటుంబాలకు ఆటోల పంపిణీ

రాజేంద్రనగర్: సారావృత్తి మానేసిన కుటుంబాలకు ప్రభుత్వం ఉపాధి కల్పిస్తున్నదని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మళ్లీ సారా వృత్తి వైపు వెళ్లకుండా ఉండేందుకు సబ్సిడీ రుణాలు ఇస్తున్నామన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలో వృత్తి మానేసిన ఆరుగురికి స్వయం ఉపాధి కింద ఆటోలను అందేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సనX రాధ, గ్రంథాలయ సంస్థ చైర్మనX రాజేశ్వర్‌గౌడ్, ఎక్సైజ్‌సీఐ బాలన్నగౌడ్, ఎస్సై భీంరెడ్డి రాంరెడ్డి తదితదరులు పాల్గొన్నారు.


ఆటోలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

విద్యుతX చౌర్యం కేసులో జరిమానాలు

మహబూబ్‌నగర్ క్రైం: విద్యుతX చౌర్యం కేసులో భారీ జరిమానాలు విధించారు. నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండలంలో ఫౌల్ట్రీ యజమాని అరుణ్ విద్యుతX మీటర్ ట్యాంపరింగ్ చేస్తూ పట్టుబడ్డాడు. కొంతకాలంగా ఈయన 25,372 వాట్ల విద్యుతX చౌర్యం పాల్పడినట్లు తేలగా, రూ.9,39,455 జరిమానా విధించినట్లు విజిలెనXస ఇనXస్పెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. తాడూర్ గ్రామంలో హరిమయస్వామి ఆశ్రమంలో మీటర్ ట్యాంపరింగ్‌కు పాల్పడగా జరిమానా విధించారు. అదే విధంగా దేవరఫస్లావాడకు చెందిన అవిటి వీరన్న విద్యుతX చౌర్యం చేస్తూ రెండోసారి పట్టుబడగా ఆయనను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు.

‘పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నవారే రాజీనామా చేయాలి’

రాజేంద్రనగర్: టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ముందుగా రాజీనామా చేయాని కాంగ్రెస్ కౌన్సిర్లు డిమాండ్ చేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు కట్టారవికిషనX రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, ఖాజాపాష, గంజి ఆంజనేయులు మాట్లాడారు. అధికార పార్టీ నేతలు ఇతర పార్టీలనుంచి గెలిచిన కౌన్సిలర్లను తమ వైపు తిప్పుకోని దివాళ కోరు రాకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న నాయకులు ముందుగా రాజీనామా చేస్తే తాము పదవులకు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.సమావేశంలో నాయకుఉ షబ్బీర్‌అలీ, బాలస్వామి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు



మహబూబ్‌నగర్

తిరుమల	ఫిదా
బాలాజీ	గౌతమ్ నంద
వెంకటాద్రి	దువ్వాడ జగన్నాథమ్
వెంకటేశ్వర గోల్డ్	నిన్నుకోరి..
శ్రీనివాస	నక్షత్రం
మహేశ్వరి	బుడ్డారెడిపల్లి బ్రేకింగ్ న్యూస్
శ్రీకృష్ణ	ముబారకX



టమాట	40	క్యాప్సికమ్	44
వంకాయ	34	దొండకాయ	30
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	48	బిర్నీస్	44
బెండ	30	బీట్‌రూట్	40
బీరకాయ	30	సోరకాయ	16
కాకరకాయ	34	చామగడ్డ	40
చౌళకాయ	30	ఆలుగడ్డ	16
క్యాబేజి	20	కీరదోస	30
క్యారెట్	70	ఉల్లిగడ్డ	16

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కోతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	04

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

విద్యుతX అధికారుల నెంబర్లు

ఏఈ టౌన్-1	- 9440813457
ఏఈ టౌన్-2	- 8331044194
ఏఈ టౌన్-3	- 9440813459
ఆప్‌రేషన్ డీఈ మహబూబ్‌నగర్	- 9440813418
ఏడీఈ పట్టణం	- 9440813431
ఎస్‌ఈ కంట్రోల్‌రూమ్	- 9440768928
డీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813416
ఏడీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813425
ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813450
డీఈటీ	- 9440813415
ఎస్‌ఈ మహబూబ్‌నగర్	- 9440813414

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhrajyothy

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ -	99859 21377
విద్యావిభాగం, క్రీడలు -	94411 41359
విద్యుత్, వ్యవసాయం -	94407 19916
వైద్యవిభాగం -	98888 16016
కలెక్టరేట్ -	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ-	94417 40122
భగీరథకాలనీ -	94942 70180
పాలమూరు యూనివర్సిటీ -	81067 53804

ఆకాశం వైపు అన్నదాత చూపు

- వర్షాలు లేక ఎండుతున్న పంటలు
- ఆందోళన చెందుతున్న రైతులు

నారాయణపేట / రూరల్ / ధన్వాడ / దామరగిద్ద : ఈ వర్షాకాలంలో సాగు చేసిన పంటలు వరుణుడు కరుణించకపోవడంతో దాదాపు ఎండుముఖం పట్టాయి. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అదే పరిస్థితి నెలకొంది. కంది, పత్తి, ఆముదం, ఎర్ర జొన్న, వరి తదితర పంటలు వాడుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరుణుడి రాక కోసం అన్నదాతలు నిరీక్షిస్తున్నారు.

● పేట మండలంలో వరి పంటను 1,100 ఎకరాల్లో, కంది 18వేల ఎకరాల్లో సాగు చేశారు. పత్తి 7,500 ఎకరాలు, జొన్న 2వేల ఎకరాలు, ఆముదం 3,500ల ఎకరాల్లో సాగు చేశారు. మరో 400ల ఎకరాల్లో రైతులు కూరగాయలు సాగుచేసినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. వర్షాలు సరిగా పడకపోవడంతో బోర్లలో కావాల్సినంత నీరు అభించక వరి లాంటి పంటలు ఎండుముఖం పట్టాయి.

● ధన్వాడ మండలంలో దాదాపు 8వేల ఎకరాల్లో పత్తి, 5వేల ఎకరాల్లో కంది, 3వేల ఎకరాల్లో ఆముదం, వెయ్యి ఎకరాల్లో జొన్న, 2వేల ఎకరాల్లో వరి సాగుచేశారు. భారీ వర్షాల జాడ లేకపోవడంతో బోర్లలో నీటి మట్టం పెరగక చర్లపల్లి, కిష్టాపూర్, హనుమాన్X పల్లి, రాంకిష్టాయిపల్లి గ్రామాల్లో పంటలు ఆశించిన రీతిలో పెరగలేదు.

● దామరగిద్ద మండల కేంద్రంతో పాటు క్యాతన్X పల్లి, మద్దెల్‌బీడ్, బాపన్X పల్లి తదితర గ్రామాల్లో వరి పంటలు ఎండిపోతున్నాయి. ఇవే కాకుండా ఆరుతడి పంటలైన పత్తి, ఆముదం, పెసర, జొన్న లాంటివి కూడా వరుణుడు కరుణించక వాడుముఖం పట్టాయి.



మద్దెల్‌బీడ్‌లో నీళ్లులేక బీటలు వారిన వరి పొలం

లోఓల్టేజీ కరెంట్‌తో వరి ఎండిపోయింది..



వర్షాభావంతో పాటు బోరుకింద ఎకరా సాగు చేసిన వరి పంట లోఓల్టేజీ కరెంట్ సమస్యతో మోటారు నడవక ఎండిపోయింది. రూ.20వేల పెట్టుబడి పెట్టిన. చివరకి నష్టపోవాల్సి వస్తోంది. పోయినసారి పంటనష్టం వచ్చింది కదా ఈసారైనా కొంత లాభపడుదామంటే ఇలా అయ్యింది.

● విశ్వనాథ్, రైతు, నారాయణపేట

బోరులో నీరు రావడం లేదు..



ఉన్న బోరు కింద ఎకరా వరి సాగుచేయడంతో పాటు రెండెకరాల్లో పత్తిని సాగుచేశా. అయితే వర్షాలు సకాలంలో కురవక వరి పంట ఎండిపోతోంది. వరి సాగుచేసి భూమి పగుళ్లుగా మారుతోంది. నీరు లేక సమస్యగా ఉంది. రోజుకు కేవలం గంటైనా బోరు దుంకడం లేదు. వర్షం వస్తే బాగుంటుంది.

● కిష్ట్యానాయక్, రైతు, బోయిన్‌పల్లి తండా

ఎకరా పొలంలో వరిసాగు చేశా..



ఉన్న ఒక బోరు కింద ఎకరా పొలంలో వరిని సాగుచేశా. అయితే బోరు వట్టిపోయి ఎకరా వరి పంటకు సైతం నీరు సరిపడడం లేదు. మొదట్లో కొంచెం వర్షాలు బాగానే పడ్డాయి. దీంతో ఆశతో వరి సాగు చేశా. తీరా ఇప్పుడు వర్షాలు లేక బోర్లు ఎండిపోయి దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నాం.

● వెంకట్‌రెడ్డి, రైతు, లక్ష్మీపూర్

రెండెకరాల పత్తి పంట వాడుతోంది..



రెండెకరాల్లో పత్తిని సాగుచేశా. అయితే ఇదివరకు వర్షాలు కురవకపోవడంతో పత్తి పంట వాడుముఖం పట్టింది. బుధవారం రాత్రి కురిసిన కొద్దిపాటి జల్లులతో పంట కొంత మేర ఊపిరి పీల్చుకుంది. ఇలాగే వర్షం కురిస్తే తప్ప పత్తిపంట సైతం ఎండిపోయే పరిస్థితి ఉంది. అధికారులు ఆదుకోవాలి.

● చందర్‌నాయక్, రైతు, బోయిన్‌పల్లి తండా

బోర్లలో నీటి మట్టం పడిపోయింది..



ప్రతి సంవత్సరం ఆరు ఎకరాల్లో వరి సాగు చేస్తా. కానీ 45రోజుల నుంచి భారీ వర్షాలు లేకపోవడంతో బోర్లలో నీటిమట్టం పెరగలేదు. ఉన్ననీరు తగ్గిపోయింది. దీంతో వరి సాగు చేసేందుకు ధైర్యం చాలడం లేదు. నారు మడిని సిద్ధం చేశాను. నీరులేక వరుణ దేవుడి కరుణ కోసం ఎదురు చూస్తున్నా.

● బి.పరంధాములు, రైతు, కంసాన్‌పల్లి

ఆశతో వరి పంటను సాగు చేసుకున్నా..



వర్షాకాలం పరిస్థితులు అనుకూలిస్తాయని బోర్లలో నీటిమట్టం పెరిగి వేసిన పంట చేతికి వస్తుందనే ఆశతో బోరుకింద అర ఎకర వరి పంటను సాగు చేశా. బోరు నుంచి వచ్చే కొద్దిపాటి నీరు సైతం రాకపోవడంతో వేసిన పంట ఎండిపోయింది. అప్పులు తీర్చలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.

● ఇళ్ల మొగులప్ప, రైతు, దామరగిద్ద

తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరం

- మున్సిపల్ వైస్ చైర్మన్X నందు నామాజీ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నారాయణపేట టౌన్ : తల్లిపాలే నవజాత శిశువులకు శ్రేయస్కరమని మున్సిపల్ వైస్ చైర్మన్X నందు నామాజీ అన్నారు. స్థానికంగా 9, 10, 11 అంగన్X వాడీ కేంద్రాల్లో గురువారం తల్లిపాల వారోత్సవాన్ని ప్రారంభించారు. ఆంధ్రజ్యోతి దిన పత్రికలో గురువారం తల్లిపాల వారోత్సవాల జాడ ఎక్కడ అనే శీర్షికన వచ్చిన వార్తకు స్పందించి సబ్‌కలెక్టర్ కృష్ణాదిత్య ఐసీడీఎస్ సీడీపీఓపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీంతో సీడీపీఓ వెంటనే స్థానికంగా అంగన్X వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించాలని సూచించారు. దీంతో కార్యక్రమాన్ని మూడో రోజు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన పుర వైస్‌చైర్మన్X నామాజీ మాట్లాడుతూ పుట్టినప్పటి నుంచి పిల్లలు ఆరోగ్యంగా పెరిగేందుకు తల్లిపాలు ఉపయోగపడుతాయన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే పోషకాలు అందుతాయని వైద్యులు తెలిపారన్నారు. కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ రఘురామయ్యగౌడ్, సుజాత, ఏఎన్X ఎం సువశేషమ్మ, టీచర్లు నారాయణమ్మ, లక్ష్మీబాయి, అరుణ, రాఘవేంద్రమ్మ, వెంకటమ్మ, వైశాలి, గంగమ్మ పాల్గొన్నారు.

కోయిలకొండ రూరల్ : తల్లి పాలే బిడ్డకు రక్షణ అని, బిడ్డ ఎదిగేందుకు తల్లిపాలే శ్రేయస్కరమని అంగన్X వాడీ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని వింజమూరు గ్రామంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, కిషోరబాలికలకు కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సమగ్రంగా పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్X ఎం నర్సింహులు, రాంచంద్రయ్య, అంగన్X వాడీ కార్యకర్తలు యాదేశ్వరి, స్వాతి, దీపికరాణి, జ్యోతి, ఎంపీటీసీ స్వరూపరాణి ఉన్నారు.

ధన్వాడ : స్థానిక తహసీల్దార్ కార్యాలయ పరిధిలో గల అంగన్X వాడీ కేంద్రం వద్ద గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి పాలలో ఉండే పోషక విలువలను, వాటి ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో అంగన్X వాడీ కార్యకర్తలు నిర్మల, భూదేవి, రాణి, శారద తదితరులు పాల్గొన్నారు.



పేటలో మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్X



వింజమూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కార్యకర్తలు

గిరిజన తండాలో విషాదఛాయలు

ధన్వాడ : మండలంలోని చర్లపల్లి పంచాయతీ పరిధిలో గల మీదికుంట తండాకు చెందిన కొందరు హన్వాడ మండలం దాసరిపల్లి తండాలో ఓ పెళ్లికి వెళ్లి ట్రాక్టర్‌పై బుధవారం రాత్రి తిరిగి వస్తూ కోయిల్‌కొండ మండలం పారుపల్లి వద్ద బోల్తా పడిన విషయం తెలిసిందే. ఈ సంఘటనలో జయరాం తండాకు చెందిన మౌనికతో పాటు కోయిల్‌కొండ మండలం ఖాజాపూర్‌కు చెందిన పెళ్లి కుమార్తె మేనత్త కమలమ్మ మృతి చెందడంతో మీదికుంట తండాలో విషాదఛాయలు అలముకున్నాయి. ఇదే తండాకు చెందిన యువకులు రవి, శీను, రవి, వసంత్X తీవ్రంగా గాయపడగా గోపెమ్మ(55) పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

'జాగ్రత్తలు పాటించాలి'

నారాయణపేట రూరల్ : మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్లు వేయించడం ద్వారా 9నెలల నుంచి 15ఏళ్లలోపు చిన్నారులకు తట్టు, రుబెల్లా లాంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోటకొండ పీహెచ్‌సీ సూపర్‌వైజర్ గోవిందరాజు, ఏఎన్ఎం శైలజలు సూచించారు. మండలంలోని జాజాపూర్, ఎక్లాస్‌పూర్ గ్రామాల్లో గురువారం వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాలగారి లత, తిప్పమ్మ, నీలిరాములు, రామకృష్ణగౌడ్, రేణుక, అరుణ, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

నారాయణపేట రూరల్ : మండలంలోని కోటకొండ, బండగొండ, తిర్మలాపూర్, అమ్మిరెడ్డిపల్లి, జాజాపూర్ తదితర పాఠశాలల్లో పీఆర్టీయూ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో వై.జనార్దన్‌రెడ్డి, ఎం.రఘువీర్, కర్లిశ్రీనివాస్, ప్రకాశ్, బాల్‌రాజ్, అరవింద్, వై.రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'హరితహారంలో భాగస్వామ్యులు కావాలి'

నారాయణపేట రూరల్ : హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఎంపీడీఓ సి.వెంకటయ్య కోరారు. గురువారం మండలంలోని పేరపళ్లలో నిర్వహించిన హరితహారం గ్రామసభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గోవిందమ్మ, నర్సిములుగౌడ్, శంకర్, స్వామి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఈటెలను కలిసిన సర్పంచులు

నారాయణపేట రూరల్ : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్‌ను మండలంలోని అప్పక్‌పల్లి, భైరంకొండ సర్పంచులు కావలి రమేశ్, రామకృష్ణలు గురువారం హైదరాబాద్‌లోని ఆయన చాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా వారు తమ గ్రామాల్లో డబుల్‌బెడ్ రూమ్‌ల మంజూరు, సీసీరోడ్ల ఏర్పాటుతో పలు అభివృద్ధి కార్యక్రమాలపై వినతిపత్రం సమర్పించారు. వీరి వెంట ఆయా గ్రామాలకు చెందిన నాయకులు భీము, సుధాకార్ తదితరులున్నారు.

వైద్య శిబిరం విజయవంతం

మరికల్ : స్థానికంగా సూర్య క్లినిక్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వైద్యశిబిరం విజయవంతమైంది. ఎస్‌వీఎస్ మెడికల్ కళాశాల వారు చెవి, ముక్కు, గొంతుకు సంబంధించి డాక్టర్లు నిహారిక, రమేష్‌లు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

రేపు మినీ ట్యాంక్‌బండ్‌కు శంకుస్థాపన

మరికల్ : మరికల్‌లోని మినీ ట్యాంక్ బండ్‌కు ఈనెల 5న మంత్రి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే ఎస్‌ఆర్‌రెడ్డిలు పనుల ప్రారంభానికి శంకు స్థాపన చేయనున్నారని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రామారెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

ప్రజావాణికి వచ్చిన సమస్యకు పరిష్కారం

కోయిలకొండ రూరల్ : ప్రజావాణిలో భూమి సమస్యపై వచ్చిన ఫిర్యాదుపై గురువారం తహసీల్దార్ సువర్ణరాజ్ పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని బుర్గుపల్లి శివారులో ఉన్న సర్వే నెంబర్ 21,23 పొలాల్లో హద్దులు మాకు ఉన్నాయని పలువురు ఇచ్చిన ఫిర్యాదుపై సర్వే చేశామన్నారు. బుర్గుపల్లి, చంద్రాస్‌పల్లి క్రమ 8 కార్డులను పరిశీలించి వారికి న్యాయం చేయనున్నట్లు తెలిపారు.

కబడ్డీ క్రీడాకారులకు సత్కారం

మరికల్ : జిల్లా కేంద్రంలో ఈనెల 1న నిర్వహించిన ఖేలో భారత్X కబడ్డీ పోటీల్లో మరికల్ మండల క్రీడాకారులు మొదటి బహుమతి సాధించగా, గురువారం స్థానికంగా వారిని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో స్థానికంగా ఆపార్టీ నేతలు నాగురావు నామాజీ, రతంగ్‌పాండురెడ్డి సత్కరించారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

కోయిలకొండ రూరల్ : మండలంలోని పారుపల్లి వద్ద బుధవారం జరిగిన ప్రమాదంలో గాయపడిన ఘటనలో చికిత్స పొందుతున్న కమలమ్మ(55) గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్సై శ్రీకాంత్X రెడ్డి తెలిపారు. ఈ మేకు ఇద్దరు కుమారులు, భర్త మగ్యనాయక్ ఉన్నారని పేర్కొన్నారు. టీఆర్‌ఎస్ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, భీంరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి, కృష్ణయ్యలు బాధితులను పరామర్శించారు.

డిగ్రీ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

మరికల్ : పీయూ డిగ్రీ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు గురువారం విడుదల కాగా, మరికల్ శ్రీవిద్య కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఎంపీసీఎస్‌లో దివ్య 9.79, బీజెడ్సీలో శ్రీలత 9.59, ఎంపీసీలు రాజేశ్వరి 8.59, బీఏలో పరశురాం 8.56, సరస్వతి కళాశాలలో ఎంపీసీలో అర్చన 9.85, బీకాంలో రాధ 9.07, బీజెడ్సీలో కవిత 9.47 పాయింట్లు సాధించారు. వీరిని ఆయా కళాశాలల సిబ్బంది అభినందించారు.

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దాడులు

నారాయణపేట టౌన్ : పట్టణంలోని బార్లపై ఎక్సైజ్ ఎస్సై ఆధ్వర్యంలో గురువారం దాడులు నిర్వహించి రిజిష్టర్లను, లిక్కర్‌ను, మద్యంను పరిశీలించారు. ఎస్సై వెంట ఎక్సైజ్ సిబ్బంది తదితరులున్నారు.

'అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ'

నారాయణపేట టౌన్ : అన్నచెల్లెల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ నిలుస్తుందని జిల్లా సాధన సమితి కన్వీనర్ డా.మనోహర్‌గౌడ్ అన్నారు. గురువారం ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం శాతవాహన కాలనీలో ఏర్పాటు చేసిన రక్షాబంధన్X మహోత్సవంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డా.మదన్X , సత్యనారాయణ పాల్గొన్నారు.

మైనార్టీ విద్యార్థులకు సామగ్రి పంపిణీ

నారాయణపేట టౌన్ : స్థానికంగా మదర్సా దార్‌లూం దీనియా జామీయా మస్జీద్‌లో చదువుకుంటున్న విద్యార్థులకు నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో గురువారం సబ్‌కలెక్టర్ కృష్ణాదిత్య చేతుల మీదుగా ఉచిత విద్యా పాఠ్య పుస్తకాలు, నోటు బుక్కులు, బ్యాగులు, పెన్సిళ్లు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాములు, సయ్యద్ గయాసుద్దిన్X ఖాద్రి, గులాం మైనోద్దిన్X , గులాం దస్తగిరి చాంద్, రియాజుద్దిన్X , అబ్దుల్ రవుఫ్, చాంద్, తఖీ తదితరులు పాల్గొన్నారు.

అనాథ బాలికలకు బుక్కుల పంపిణీ

నారాయణపేట టౌన్ : మహబూబ్‌నగర్‌లోని రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 70మంది అనాథ పిల్లలకు పేటకు చెందిన సాయి సూర్యఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గురువారం నోటు బుక్కులు పంపిణీ చేశారు.

'కాంట్రాక్టు టీచర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవచ్చు'

మహబూబ్‌నగర్ కలెక్టర్: నవాబ్‌పేట మండలం కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గిరిజన సంక్షేమశాఖ జిల్లా అధికారి వై.సంధ్యారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు వెబ్‌సైట్‌లో లేదా జిల్లా కార్యాలయంలో లభించునని ఆమె తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 8 సాయంత్రంలోగా మహబూబ్‌నగర్ కార్యాలయంలో ఇచ్చి రసీదు తీసుకోవాలని సూచించారు. టెట్ మార్కుల ఆధారంగానే ఎంపిక జరుగునని తెలిపారు.

పప్పులు - అప్పలు

- బలవర్థకమైన చిరుతిండి
- పుష్కలంగా విటమిన్లు
- అప్పటికప్పుడే తయారీ

వంటావార్పు

పాలమూరు : ప్రతిఒక్కరి ఇంట్లో ఆహారంతోపాటు చిరుతిళ్లు తినేవారి సంఖ్య అధికం. తన పిల్లలు బయట చిరుతిళ్లు తిని ఆరోగ్యం పాడుచేసుకోరాదని పట్టణానికి చెందిన అవనిజ ఇంట్లోనే స్నాక్స్ చేసి పెడుతోంది. బయటి ప్రపంచంలో ప్రజల ఆరోగ్యం గురించి ఎవరు పట్టించుకుంటారు.. అన్నింటిలోనూ కల్తీ చేస్తున్నారు. కొంత సమయాన్ని వెచ్చించి మనమే ఇంట్లో ఉండే పదార్థాలతో పప్పులు - అప్పలు చేసి పెడుతున్నానని 'ఆంధ్రజ్యోతి'కి ఆమె తెలిపింది. వీటిన్ని కుటుంబ సభ్యులు కూడా ఇష్టం తింటున్నారని వివరించింది.



తయారైన పప్పులు - అప్పలు





కావలసిన వస్తువులు

శనగపప్పు : ఒక కప్పు
పెసరపప్పు : ఒక కప్పు
తెల్లనువ్వులు : అర కప్పు
బియ్యంపిండి : మూడు కప్పులు
ఎర్రకారం : మూడు టీ స్పూన్లు
మంచినీళ్లు : మూడు గ్లాసులు
వేడిచేసిన నూనె : మూడు టీ స్పూన్లు
అల్లం+వెల్లులి పేస్టు : ఒక టీ స్పూన్



తయారీ విధానం

శనగపప్పు+పెసరపప్పు+తెల్లనువ్వులు కలిపి నీటిలో మునిగేటట్లు మూడు గంటలపాటు నానబెట్టాలి. అనంతరం నీటిని ఒంపి పక్కన పెట్టుకోవాలి. పొయ్యిమీద ఒక పాన్ పెట్టి అందులో మూడు గ్లాసుల మంచినీళ్లు పోయాలి. నీరు మసులుతుండగా శనగపప్పు+పెసరపప్పు+తెల్లనువ్వులను అందులో వేసి మూత గట్టిగా మూయాలి. మూడు నిమిషాలసేపు అలా ఉంచిన తరువాత అందులోనుంచి తెల్లపొంగు వచ్చినప్పుడు బియ్యం పిండి, ఎర్రకారం, వేడిచేసిన నూనె, అల్లం+వెల్లుల్లి పేస్టు వేసి మిక్సిలో ఎచ్చ, పచ్చగా వేసుకోవాలి. అప్పుడు చిన్న లడ్డూ సైజులోకి తీసుకుని పూరిపిండిలా వత్తుకుని నూనెలో బజ్జీల మాదిరి వేగించాలి. నూనె ఎక్కువగా వద్దనుకునేవారు పెంచుపై చుక్కలనూనెతో ఎర్రగా కాల్చుకోవచ్చు. ఇంక తినటానికి 'పప్పులు - అప్పలు' సిద్ధం.

ఉపయోగాలు

నువ్వులతో అనేక ఉపయోగాలు ఉండటంతో.. నువ్వులను పవర్‌ఆఫ్ హౌజ్ అంటారు. జిన్, తయానిన్, ఐరన్, కాల్షియం, మినరల్స్, ఫైబర్, విటమిన్ 3 అధికంగా ఉంటాయి. ఎముకలకు బలాన్ని ఇస్తుంది. వయసు పెరుగుతున్నప్పటికీ అందం తగ్గినట్లు కనిపించదు. ఫైబర్ అధికంగా ఉండటంతో చెడు కొలెస్ట్రాల్‌ను తొలగిస్తోంది. ఇన్ని సుగుణాలతోపాటు నువ్వులు, నువ్వులనూనె అధికంగా వాడినవారిలో గుండెపోటు రావడం తక్కువ అవకాశాలు ఉంటాయని న్యూట్రియన్‌లు చెబుతుంటారు. దెబ్బలు తగిలినప్పుడు తొందరగా తగ్గటానికి అవకాశం ఉంటుంది. పెసరపప్పుతో శరీరానికి చల్లదనం చేకూరుతుంది. పెసరపప్పులో విటమిన్ ఏ, సీ, బీ1, బీ6, కే, ఐరన్, పాస్పరస్, మెగ్నిషియం, పొటాషియం, మాంగనీసు, క్యాల్షియం సమృద్ధిగా ఉంటాయి. పెసరపప్పు తిన్నతరువాత విటమిన్ ఏ ఎనిమిది రెట్టు పెరుగుతుందని న్యూట్రియన్‌లు చెబుతున్నారు. శనగపప్పుతో పీచు అధికంగా ఉండి మలబద్ధకాన్ని నివారిస్తోంది. ఇందులో విటమిన్ సి, బీ6తో పాటు జ్ఞానం పెరుగుతుంది. క్యాన్సర్, కణతులు రాకుండా నివారించే గుణం శనగపప్పులో ఉంటుంది.



నూనెలో వేగుతున్న అప్పలు

6న ఉచిత మెగా వైద్యశిబిరం

- ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్స్‌కు సదవకాశం

పాలమూరు: జిల్లా కేంద్రంలోని టీఎన్ జీవోస్ భవనంలో టీఎన్ జీవోస్, తెలంగాణ సెంట్రల్ పెన్షనర్స్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్యశిబిరాన్ని గ్లోబల్ ఆస్పత్రి సహకారంతో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు కె.రామకృష్ణారావు, కె.బాలకిషన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10నుంచి సాయంత్రం 4గంటల వరకు కార్డియాలజీ(గుండె), న్యూరాలజీ(నరాలు), ఆర్థో(ఎముకలు), కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య పరీక్షలకు వచ్చేవారంతా హెల్త్‌కార్డు తీసుకునిరావాలన్నారు.

వర్గీకరణకు అగ్రవర్ణ రాజకీయ పార్టీల కుట్ర

- 10న మాలల చలో ఢిల్లీ
- మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నరసింహ

పాలమూరు: వర్గీకరణ అగ్రవర్ణ రాజకీయపార్టీలు చేస్తున్న కుట్రలో భాగమేనని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి మంత్రి నరసింహ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో మాలల ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన హాజరయ్యారు. హలో మాల-చలో ఢిల్లీ కరపత్రాన్ని విడుదల చేశారు. వర్గీకరణకు వ్యతిరేకంగా ఆగస్టు 10నుంచి 12వరకు ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చెల్లదని తీర్పునిచ్చినప్పటికీ పాలకులు రాజకీయం చేయడం తగదన్నారు. ఎన్నికల సమయంలో దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా... దళితుల మధ్య చిచ్చు పెట్టాలని చూడటం సరికాదన్నారు. కార్యక్రమంలో మంత్రి చెన్నకేశవులు, యం. వెంకట్రాములు, బి.శ్యాంసుందర్, కె.నరేందర్ రాజు, అజిత్ కుమార్, ఎర్రం యాదగిరి,శ్రీనివాసులు, ఎర్రం యాదయ్య, ఊశన్న, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

- ఎమ్మార్పీఎస్ పట్టణ కన్వీనర్ డంగు ఆంజనేయులు



దీక్షలో కూర్చున్న ఎమ్మార్పీఎస్ శ్రేణులు

పాలమూరు: వర్గీకరణకు 23ఏళ్లనుంచి పోరాటం చేస్తున్నామని ఎమ్మార్పీఎస్ పట్టణ కన్వీనర్ డంగు ఆంజనేయులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్షలు గురువారానికి 15వ రోజుకు చేరుకుంది.దీక్షలో ఆంజనేయులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించేందుకు నాటినుంచి అనేకరూపాల్లో పోరాటం చేస్తున్నామన్నారు.వర్షాకాల సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలన్నారు. మాదిగ ఉపకులాలకు సమన్యాయం, జనాభా ప్రతిపాదిన ఏ.బీ.సీ.డీలుగా వర్గీకరించి న్యాయం చేయాలన్నారు. నాయకులు హెచ్.బాబయ్య, శివరాములు, సి.లక్ష్మయ్య, వెంకటయ్య, నీలయ్య, యాదయ్య, జోగు చిన్నయ్య, రమేశ్, కొమ్ము కొండన్న, బండారు రాములు, కె.తిరులమయ్య తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడుకు వెంకటస్వామి రాజీనామా

పాలమూరు: తెలంగాణ మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు బ్యాగరి వెంకటస్వామి తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.గురువారం పట్టణంలోని టీఎన్ జీవోస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘంలో కొందరు స్వార్థపూరితంగా వ్యవహరించడం, పలు కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇకనుంచి సంఘంతో ఎలాంటి సంబంధం లేదన్నారు.

టీడీపీ నేతల అరెస్టును నిరసిస్తూ ధర్నా

మహబూబ్‌నగర్ టౌన్: టీడీపీ తెలంగాణ కార్య నిర్వాహణ అధ్యక్షుడు రేవంత్ రెడ్డితో పాటు పలువురిని పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గురువారం టీఎన్ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్ ఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఉద్యమాలను నీరుగార్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఉద్యానవన విద్యార్థులు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహిస్తుంటే టీడీపీ నేత రేవంత్ రెడ్డి సంఘీభావం ప్రకటిస్తే అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. టీడీపీ నాయకులకు విద్యార్థుల ధర్నాకు సంఘీభావం తెలిపే హక్కు లేదా అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా స్వామ్యాన్ని ఖునీ చేస్తుందని ఆరోపించారు. నేతలను అరెస్టు చేసినంత మాత్రాన ఉద్యమం సన్నగిల్లదని అన్నారు.

● టీఎన్ ఎస్ఎఫ్ ర్యాలీ

ధర్నా అనంతరం టీఎన్ ఎస్ఎఫ్ నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు ధర్నాచౌక్ నుంచి కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లారు. ర్యాలీలో పెద్ద మొత్తంలో విద్యార్థులు పాల్గొనడం కలెక్టరేట్‌కు చేరుకోవడంతో పోలీసులు టీఎన్ ఎస్ఎఫ్ నేతలను ముందు జాగ్రత చర్యగా అదుపులోకి తీసుకున్నారు.

సామాజిక సేవలో యువత పాత్ర కీలకం

- రెడ్‌క్రాస్ చైర్మన్ మద్ది అనంతరెడ్డి

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): సామాజిక సేవా కార్యక్రమాలలో యువత పాత్ర కీలకమని రెడ్‌క్రాస్ కమిటీ జిల్లా చైర్మన్ మద్ది అనంతరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పీహెచ్ ఆర్ఎం డిగ్రీ కళాశాలలో నిర్వహించిన యూత్ రెడ్‌క్రాస్ అవగాహన తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో యువత వివిధ కారణాల వలన పెడదారి పడుతుందని, అక్కడి నుంచి పక్కకు రావాలంటే సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ ఉండదన్నారు. క్రమశిక్షణ, ధృడ సంకల్పం, సేవాభావం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే యూత్ రెడ్‌క్రాస్ కమిటీ లక్ష్యమని అన్నారు. అనంతరం యూత్ రెడ్‌క్రాస్ కమిటీలో 83 మంది విద్యార్థులు సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ ప్రతి నిధి విజయ్‌కుమార్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మద్ది అనంతరెడ్డి

తల్లిపాల ప్రాముఖ్యతను విస్తృతంగా తెలియజేయాలి

- కలెక్టర్ రొనాల్డ్‌రోస్



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): తల్లిపాల ప్రాముఖ్యతను సమాజానికి విస్తృతంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ రొనాల్డ్ రోస్ అన్నారు. గురువారం ఆయన తన చాంబర్‌లో రవి చిల్డ్రన్ ఆస్పత్రి యాజమాన్యం ముద్రించిన తల్లిపాల ప్రాముఖ్యత గోడపత్రికలను ఆవిష్కరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమైనవని, కనీసం 6నెలల వరకు ఎలాంటి ఆహారం ఇవ్వకుండా పిల్లలకు తల్లిపాలే పట్టించాలన్నారు. అంతేకాకుండా ముర్రుపాలలో ఉండే ప్రోటీన్లు, విటమిన్ల గురించి అవగాహన కల్పించాలన్నారు. పోస్టర్లను బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, గ్రామీణ ప్రాంతాలు, జనసమూహం ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు. రవి చిల్డ్రన్ ఆస్పత్రి ఎండీ డా. శేఖర్ పాల్గొన్నారు.



ఎండిపోతున్న వరి

వర్షాభావం ఇలా.. సాగు ఎలా?

వనపర్తి: ఈ ఏడాది ఖరీఫ్ పంటల సాగు సాగీల పడింది. జూన్ మాసంలో కొంత మెరుగైన వర్షాలు కురవడంతో రైతులు ఖరీఫ్ సాగుకు సన్నద్ధం అయ్యారు. అయితే ఆరంభంలో పంటలు సాగు చేసిన రైతులు జూలై నెలలో వర్షాలు పడక పంటలు వాడుతుంటే ఆందోళనలో పడ్డారు. వర్షపాతం ఎక్కువగా కురవాల్సిన జూలై నెలలో వరుణుడు ముఖం చాటేయడంతో ఖరీఫ్ పంటల సాగు ప్రశ్నార్థంగా మారింది. జిల్లా వ్యాప్తంగా జొన్న, మొక్కజొన్న, కంది, ఆముదం, పెసర వంటి ఆరుతడి పంటలన్నీ నీరు లేక వాడిపోతున్నాయి. ముఖ్యంగా జూరాల రిజర్వాయర్ పూర్తిగా నిండకపోవడంతో ప్రధాన ఎడమ కాల్వ పరిధిలోని ఆయకట్టు సాగు దారుణంగా పడిపోయింది. గత ఏడాది జూలై మాసంలోనే జూరాల నిండి వరదలు రాగా, ఈ ఏడాది కృష్ణానదికి వరదల జాడే లేదు. ఖరీఫ్‌లో సాధారణంగా 61 వేల 435 ఎకరాలలో వరి సాగవ్వాల్సి ఉండగా కాలువలకు నీరు వదలకపోవడంతో కేవలం 10,681 ఎకరాలలో మాత్రమే రైతులు పంటలు సాగు చేస్తున్నారు. చాలామంది రైతులు జూరాల నిండుతుందో లేదో, నీరు వస్తుందో రాదో అని నారు ముదిరిపోతున్నా వరి సాగుకు ముందుకు రాలేదు. ఇటీవల కర్ణాటక రాష్ట్రంలోని నారాయణపూర్ డ్యాం నుంచి జూరాలకు నీరు చేరుతుండడంతో అధికారులు ఎడమ కాల్వకు నీటిని విడుదల చేశారు. దీంతో జూరాల ఆయకట్టు రైతులు నాట్లు వేసుకోవడానికి సిద్ధమయ్యారు. ఇక కొన్నిచోట్ల వాడిపోతున్న మొక్కజొన్న పంటలను కాపాడుకోవడానికి రైతులు స్ప్రింకర్ల ద్వారా తిప్పలు పడుతున్నారు. మొత్తంపై ఈ ఖరీఫ్‌లో తీవ్ర వర్షాభావంతో జిల్లాలో సాగు భారీగా పడిపోయింది. ఖరీఫ్‌లో సాధారణంగా 61 వేల 435 ఎకరాలలో వరి సాగవ్వాల్సి ఉండగా కేవలం 10,681 ఎకరాలలో మాత్రమే సాగు చేసుకున్నారు. అదే విధంగా మొక్కజొన్న 51,796 ఎకరాలలో సాగు కావలసి ఉండగా 23,138 ఎకరాలలో, జొన్న - 7,160 ఎకరాలకు గాను 3,879 ఎకరాలు. ఆముదాలు 24,126 ఎకరాలకు గాను 8,730, పెసర 1,472 ఎకరాలకు గాను 1,324, పత్తి 8,794 ఎకరాలకు గాను 7,887 ఎకరాలలో సాగయ్యాయి. వనపర్తి జిల్లా మొత్తంగా ఖరీఫ్‌లో వివిధ పంటలు అన్ని కలిపి లక్షా 86 వేల 550 ఎకరాలలో సాగు అవ్వాల్సి ఉండగా నేటికీ 75 వేల 365 ఎకరాలలో మాత్రమే సాగయ్యాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉండడం వల్లే ఖరీఫ్ సాగు 40 శాతం మాత్రమే అయిందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.



రాజనగరం సమీపంలో నారు మడిలో నీళ్లు నింపుకుంటున్న మహిళ

● వనపర్తి మండలం రైతులు రైతులు నిరాశలో ఉన్నారు. అనుకున్న స్థాయిలో వర్షాలు కురియకపోవడంతో వరి సాగుపై రైతులు ఆశలు వదులుకున్నారు. మండలంలో జొన్న 274 ఎకరాల్లో, మొక్కజొన్న 561 ఎకరాల్లో, కంది 270 ఎకరాల్లో, పెసర్లు 90 ఎకరాల్లో, ఆముదం 582 ఎకరాల్లో, పత్తి 73 ఎకరాల్లో సాగు చేశారు.

● గోపాల్‌పేట మండలంలో రైతులు మొక్కజొన్న, జొన్న వరి, మక్క పంటలను సాగు చేశారు. అయితే వర్షాలు లేక పంటలు ఎండుముఖం పడ్డాయి. మండలంలో 8,600 ఎకరాల్లో మొక్కజొన్న, 600 ఎకరాల్లో జొన్న, 3వేల ఎకరాల్లో వరి సాగు చేశారని వ్యవసాయ అధికారి రాజశేఖర్ తెలిపారు.

● ఖిల్లాఘనపురం మండల వ్యాప్తంగా 15 వందల ఎకరాల్లో పత్తి పంటను, 12 వందల ఎకరాల్లో మొక్కజొన్న, 800 ఎకరాల్లో ఆముదం, 300 ఎకరాల్లో జొన్న పంటను రైతులు సాగు చేశారు. ఆశించిన మేర వర్షాలు కురవకపోవడంతో పైరు ఎండిపోతున్నాయి.

● కొత్తకోట మండలంలో మెట్ట పంటల పరిస్థితి ఆశాజనకంగా లేదు. పంట మొక్కలు పెరిగే సమయంలో వరుణుడు ముఖం చాటేశాడు. మండల వ్యాప్తంగా జొన్న 20 హెక్టార్లు మొక్కజొన్న 32, ఆముదం 452, కంది 538, పెసర 10, మినుములు 4 హెక్టార్లలో వేశారు.

● అమరచింత మండలంలో ఈ ఖరీఫ్‌లో 2వేల 600 ఎకరాల్లో చెరుకు, 500 ఎకరాల్లో వరి, కంది 5వేల 600 ఎకరాల్లో, ఆముదం 350 ఎకరాల్లో, పత్తి 450 ఎకరాల్లో, జొన్న 8 ఎకరాల్లో సాగు చేస్తున్నారు.

● మదనాపురంలో మండలంలో 4,200 ఎకరాల్లో కందులు, ఆముదం 1300 ఎకరాల్లో, పత్తి 60 ఎకరాల్లో సాగువుతున్నాయి. అడపదడప కురుస్తున్న వర్షాలు వర్షాలు పంటలకు జీవం పోసినట్లయింది. 40 రోజుల వ్యవధిలో రెండు, మూడు సార్లు వర్షాలు పడితే పంటలు చేతికి వస్తాయని రైతులు చెబుతున్నారు.

● ఆత్మకూరు మండలంలో ఈ ఏడాది ఖరీఫ్ సాగు తగ్గింది. మొత్తంలో 11 వేల 75 ఎకరాలు సాగు అవాల్సి ఉండగా 4 వేల 57 ఎకరాల్లో మాత్రమే పంటలు సాగువుతున్నాయి. వరి 489 ఎకరాలు, జొన్న 10 ఎకరాలు, కంది 17వందల 2 ఎకరాలు, ఆముదం వెయ్యి 32 ఎకరాలు, పత్తి 162 ఎకరాలు, చెరుకు 652 ఎకరాలు, మిరప ఏడున్నర ఎకరాల్లో సాగు చేస్తున్నారు.

● పెబ్బేరు మండలంలో ఖరీఫ్‌లో 1200 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. కందులు 700 ఎకరాలు, మినుములు 300, వేరుశనగ 100, పెసర్లు 40, పత్తి 20 ఎకరాల్లో సాగువుతోంది. మండలంలో 90 శాతం రైతులు జూరాల కాలువల కింద పంటలు సాగు చేస్తున్నారు.

● శ్రీరంగాపురం మండలంలో వెయ్యి ఎకరాల్లో వేరుశనగ, జొన్నలు, ఆముదాలు, మొక్కజొన్న, మినుములు తదితర పంటలు వేశారు. రంగ సముద్రం ఆయకట్టు కింద వరినాట్లు వేస్తున్నారు.

● వీపనగండ్ల మండలంలో వర్షాభావంతో ఖరీఫ్ సాగు తగ్గింది. బోర్లు, బావుల కింద వరి 490 ఎకరాలలో సాగైంది. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు ఆశాజనకంగా ఉన్నాయి.

● చిన్నంబావి మండలంలో వరి 12 వందల 54 ఎకరాలు, మొక్కజొన్న 4వేల 859, కందులు 321, పెసర్లు 535 ఎకరాలు, ఉల్లిపంట 441, చెరుకు 105 ఎకరాల్లో సాగవుతున్నాయి. మండల పరిధిలో 32 వేల ఆయకట్టుకు గానూ సుమారు 10 వేల ఎకరాల్లో పంటలు సాగు చేశారు. మిగత పొలాల్లో రెండవ పంట కోసం రైతులు వేచి చూస్తున్నారు.



రాజాపూర్‌లో ఎండిన మొక్కజొన్న

ఖరీఫ్..



మక్తల్: ఎండు ముఖం పట్టిన ఆముదం పంట

వర్షం కోసం ఎదురుచూపు

(మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : వరుణ దేవుడి కరుణ కోసం పాలమూరు జిల్లా రైతాంగం ఎదురుచూపులు చూస్తోంది. ఒక్కటంటే ఒక్క వాన కురిస్తే పైర్లు బతుకుతాయని ఆశిస్తోంది. జిల్లాలో జూన్ లో మురిపించిన వాన జూలైలో ముఖం చాటేయడంతో పైర్లు వాడుముఖం పట్టాయి. జూన్ లో సాధారణ వర్షపాతం 76 మిల్లీ మీటర్లకుగాను 140.33 మిల్లీ మీటర్ల వర్షం కురియడంతో సగటున 84.6 శాతం అధికంగా నమోదైంది. దాంతో సంతోషపడ్డ అన్నదాతలు మెట్ట పంటలు పెద్ద ఎత్తున సాగుచేశారు. కానీ పైర్లు మొలకెత్తి, ఎదిగే దశలో జూలైలో వానలేక పోవడంతో వాడుముఖం పట్టాయి. ఈ నెలలో 148.5 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికిగాను నెలాఖరు నాటికి 93.8 మిల్లీ మీటర్ల వర్షపాతమే నమోదైంది. 36.8 మిల్లీ మీటర్ల తక్కువగా కురిసింది. జిల్లాలోని 26 మండలాలకుగాను ఇప్పటి వరకు కృష్ణ, రాజాపూర్ మండలాల్లో కనిష్ట వర్షపాతం నమోదైంది. కృష్ణ మండలంలో 229.2 మిల్లీ మీటర్ల వర్షపాతానికి గాను 91.3 శాతం తక్కువగా అంటే కేవలం 20 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే నమోదైంది. రాజాపూర్ మండలంలో 227.3 మిల్లీ మీటర్ల వాన కురవాల్సి ఉండగా, 29.9 శాతం తక్కువగా 159.4 మిల్లీ మీటర్ల మాత్రమే పడింది. ఉట్కూరు, హన్వాడ, మహబూబ్‌నగర్ రూరల్, భూత్పూర్, బాలానగర్ మండలాల్లో అతి తక్కువ వర్షపాతం కురిసింది.

వానల్లేక ఎండుతున్న పైర్లు

జూలైలో సరైన వర్షాలు లేకపోవడంతో వర్షాధారంగా సాగుచేసిన మొక్కజొన్న ఎండుతుంటే, నాటుకు సిద్ధమైన వరినార్లు ముదిరిపోతున్న పరిస్థితి నెలకొంది. జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ సాధారణ సాగు 2,47,102 హెక్టార్లు. అందులో వర్షాధార సాధారణ సాగు 2,11,093 హెక్టార్లు కాగా, 2,10,156 హెక్టార్లలో పంటలను సాగు చేశారు. ఇందులో మొక్కజొన్న 37,254 హెక్టార్లలో, కందులు 65,200 హెక్టార్లలో, జొన్న 15,120 హెక్టార్లలో, పత్తి 60,275 హెక్టార్లలో, ఆముదం 18,250 హెక్టార్లలో, పెసర్లు, మినుములు 5,800 హెక్టార్లలో, ఇతర పంటలు 8,257 హెక్టార్లలో సాగు చేశారు. మరో 3,550 హెక్టార్లలో నాటేందుకు వరినార్లు సిద్ధం చేసుకున్నారు. వర్షాలు లేక జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న పైరు వాడుపట్టింది. ప్రధానంగా రాజాపూర్, హన్వాడ, కృష్ణ, గండీడ్ మండలాల్లో ఎండిపోయే పరిస్థితికి చేరింది. బోర్లలో నీళ్ల అడుగంటడంతో వరి సాగయ్యేనా? అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఫోకస్
F.O.C.U.S



ఖిల్లాఘనపురంలో ఎండిపోవడానికి సిద్ధంగా ఉన్న మొక్కజొన్న పైరు

పైర్లు ఎండిపోతున్నాయి. రైతుల గుండెలు మండుతున్నాయి. ఆశల సాగు అన్నదాతతో ఆడుకుంటోంది. వ్యవసాయ జూదం కుదేలు చేస్తోంది. జూన్‌లో మెరుగైన వర్షాలు కురవడంతో రైతులు ఆనందంతో ఖరీఫ్ పంటలు సాగు చేశారు. జూలై వచ్చేసరికి వరుణుడు ముఖం చాటేయడంతో ఆందోళనలో పడ్డారు. ఉమ్మడి జిల్లాలో జొన్న, మొక్కజొన్న, కంది, ఆముదం, పెసర వంటి పంటలన్నీ నీరు లేక వాడిపోతున్నాయి. ముఖ్యంగా జూరాల రిజర్వాయర్ పూర్తిగా నిండకపోవడంతో ప్రధాన ఎడమ కాల్వ పరిధిలోని ఆయకట్టు సాగు దారుణంగా పడిపోయింది. కొన్నిచోట్ల వాడిపోతున్న మొక్కజొన్న పంటలను కాపాడుకోవడానికి రైతులు స్ప్రింకర్ల ద్వారా తిప్పలు పడుతున్నారు. మొత్తంపై ఈ ఖరీఫ్‌లో తీవ్ర వర్షాభావంతో సాగు భారీగా పడిపోయింది.

మొక్కజొన్న ఎండిపోతోంది



మేం ఆరు ఎకరాల్లో మొక్కజొన్న, 12 ఎకరాల్లో పత్తి సాగు చేశాం. ఐదెకరాల్లో వరివేస్తాం. మూడు బోర్లుంటే రెండు ఎండిపోయాయి. ఒక్క బోరుపైనే ఆధారపడాల్సి వస్తోంది. నారుమడి ఇప్పటికే ముదిరిపోయింది. ఒక్కవాన కురిస్తే మేం బతికి బట్టకడతాం.

-రవీందర్ రెడ్డి, రైతు, మద్దిగట్ల, భూత్పూర్ మండలం

రూ.30 వేలు పెట్టుబడి పెట్టా



మూడెకరాల్లో కంది, ఎకరంలో పత్తి సాగు చేశా. బోరు కింద మరో మూడెకరాల్లో నాటడానికి వరి నారు పోసుకున్నా. నెల రోజుల నుంచి వర్షాలులేక పోవడంతో పంటలు వాడుతున్నాయి. ఇప్పటికే అప్పుచేసి రూ.30 వేలు పెట్టుబడి పెట్టా. వరుణ దేవుడు కరుణిస్తే తప్ప మరో మార్గంలేదు.

- ఉప్పరి హన్మంతు, రైతు, మక్తల్


కొంత ఊరట

నారాయణపేట రూరల్: మండలంలో వరితో పాటు కంది, పత్తి, పెసర, జొన్న, ఆముదం పంటలను సాగు చేశారు. వరి 1,100 ఎకరాల్లో, కందులు 18 వేల ఎకరాల్లో సాగు చేశారు. వీటితో పాటు పత్తి 7,500, జొన్న రెండు వేల, ఆముదం 3,500, కూరగాయలు 400 ఎకరాల్లో సాగు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. పత్తి, కంది పంటలు వాడు ముఖం పట్టగా, ఇటీవల కురిసిన వర్షానికి కొంత ఊపిరి పీల్చుకున్నాయి. బోర్లలో నీళ్ల లేక వరి ఎండుతోంది.

ధన్వాడ: మండలంలో ఎనిమిది వేల ఎకరాల్లో పత్తి, ఐదు వేల ఎకరాల్లో కందులు, మూడు వేల ఎకరాల్లో ఆముదం, వెయ్యి ఎకరాల్లో జొన్న, రెండు వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. 45 రోజులుగా వర్షాలు లేక పంటలు ఎండుతున్నాయి. బోర్లలో నీటి మట్టం అడుగంటడంతో వరిసాగు ప్రశ్నార్థకంగా మారింది. చర్లపల్లి, కిష్టాపూర్, హనుమాన్ పల్లి, రాంకిష్టాయిపల్లి గ్రామాల్లో మొక్కజొన్న ఎండింది. బుధవారం రాత్రి కురిసిన వర్షంతో పంటలకు కొంత ఊరట లభించింది.

1,200 ఎకరాల్లో ఎండుతున్న పంటలు

మక్తల్: వర్షాభావంతో మండలంలో పత్తి, కంది, వరి, ఆముదం పంటలు 1,200 ఎకరాల్లో ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ ఖరీఫ్‌లో కందులు 15 వేలు, వరి 10 వేలు, పత్తి 15 వేలు, ఆముదాలు ఐదు వేలు, ఇతర పంటలు మరో ఐదు వేలు మొత్తం 50 వేల ఎకరాల్లో సాగు చేశారు. బోర్లల్లో నీరు అడుగండంతో పాటు నెల రోజులుగా వర్షం లేక పంటలు ఎండుతున్నాయి.



ధన్వాడ మండలం చర్లపల్లిలో ఎండిపోతున్న జొన్న పంట

చినుకు రాలదు.. చింత తీరదు..

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ : వరుసగా మూడేళ్ల నుంచి వెంటాడుతున్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యం జిల్లా రైతాంగాన్ని కుదేలు చేస్తుంది. ఈ ఖరీఫ్ సీజన్ లో కూడా వరుణ దేవుడు ముఖం చాటేయడంతో సాగు సంక్షోభంలో పడింది. వేసిన పంట ఎదుగుదలకు వచ్చే కీలక సమయంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో రైతులు వానకోసం ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. జిల్లాలో వ్యవసాయం ప్రధానంగా వర్షాధారం కావడంతో వరుణదేవుని కరుణకటాక్షాల కోసం రైతులు పూజలు కూడా నిర్వహిస్తున్నారు. ఖరీఫ్ సీజన్ లో జిల్లావ్యాప్తంగా పత్తి, మొక్కజొన్న పంటలను సాగు చేశారు. సకాలంలో వర్షాలు రాక మొక్కజొన్న పంట వాడుపడుతుంది.మరో వారం రోజుల వ్యవధిలో వర్షాలు రాకుంటే పత్తి రైతులకు కూడా కష్టాలు తప్పేలా లేవు.



తెలకపల్లి పత్తిచేనుకు స్పింకర్ల ద్వారా నీళ్లు పెడుతున్న దృశ్యం

సాధారణ విస్తీర్ణం కంటే తక్కువ సాగు

జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో సాగు విస్తీర్ణం 30 శాతం తగ్గింది. జూన్ ప్రారంభంలో మృగశిర కార్తిలో నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ ప్రాంతాలలో విత్తనాలు వేసుకోవడానికి అనువైన వర్షాలు పడ్డాయి. దీంతో రైతులు పత్తి, మొక్కజొన్న పంటలను సాగు చేయడం వైపే ప్రధానంగా దృష్టి సారించారు. గత ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మొక్కజొన్న పంట ఎండిపోగా ఆలస్యంగా కురిసిన వర్షాలతో పత్తి రైతులకు మేలు చేకూరింది. ధర కూడా గిట్టుబాటు కావడంతో ఈ ఏడాది రైతులు ప్రధానంగా పత్తి పంటను రికార్డు స్థాయిలో సాగు చేశారు. జిల్లాలో నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాలలో ఖరీఫ్‌లో 5లక్షల 55వేల 535 ఎకరాల్లో పంటలు సాగు చేయాల్సి ఉండగా అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాలల్లోని కొన్ని ప్రాంతాలలో సగటు వర్షపాతం నమోదు కాకపోవడంతో కేవలం 3లక్షల 44వేల ఎకరాల్లో మాత్రమే వివిధ పంటలు వేశారు. సాగు విస్తీర్ణంలో దాదాపు 2లక్షల ఎకరాలు పత్తిపంట వేసిన రైతులు 87వేల 707ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు. దీంతో ఇప్పటివరకు జిల్లాలో 70శాతం మాత్రమే సాగు విస్తీర్ణం నమోదైంది.



వెల్లండ వర్షం లేకపోవడంతో వాడిపోయిన పత్తి

రైతులను ఆదుకోవాలి



ఎల్లయ్య, గట్టురాయిపాకుల : సకాలంలో వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. అప్పులు చేసి పత్తి, మొక్కజొన్న తదితర పంటలు వేసుకున్నాం. కాని ప్రారంభంలో ఆశాజనకంగా ఉన్న వర్షాలు ఆ తర్వాత రాకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. ఇప్పటికే రెండు సార్లు విత్తనాలు వేశాము. మళ్లీ వేసే పరిస్థితి లేదు. ప్రభుత్వం ఆదుకొని చేయూతనివ్వాలి. రెండు సంవత్సరాలుగా పంట నష్ట పరిహారం కూడా పూర్తిగా అందలేదు. దీంతో అప్పులు పెరిగిపోయాయి.

వర్షం కోసం పూజలు

దాదాపు రెండు వారాలుగా వానలు పడకపోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నరు. వర్షాల కోసం గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. చెరువుల వద్ద భజనలు చేస్తున్నారు. వరదపాశం పోస్తున్నారు. ఉప్పునుంతల మండలం పెనిమిళ్ళ గ్రామంలో గురువారం సర్పంచ్ జక్కన్న ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు అభిషేకం చేశారు. అనంతరం వరదపాశం పోసి నాకారు. బల్మూరు ఊర చెరువు వద్ద గ్రామస్థులు వరద పాశం నిర్వహించారు. కావళ్లతో నీళ్లు తీసుకొచ్చి పూజలు చేశారు. చెరువులో భజనలు చేశారు.

ముఖం చాటేసిన వరుణుడు


జూన్ మాసంలో పర్వాలేదనిపించిన వరుణదేవుడు జూలై మాసంలో జాడ లేకుండా పోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. ప్రధానంగా మొక్కజొన్న పంటకు చినుకే కరువయ్యింది. వర్షాకాలం సీజన్ ప్రారంభంలోనే రైతులు మొక్కజొన్న పంట వేశారు. పంట ఎదుగుతున్న కీలకమైన దశలో వర్షాలు లేక మొక్కలు వాడిపోతున్నాయి. వర్షాభావ పరిస్థితులకు తోడు పగటి ఉష్ణోగ్రతలు కూడా బాగా పెరిగిపోవడంతో ఆ ప్రభావం మొక్కజొన్నపై గణనీయంగా పడింది. పత్తి, కంది పంటలకు మరో వారం రోజుల పాటు వర్షాలు రాకున్నా మొక్కలు నిలదొక్కుకునే పరిస్థితి ఉంది. కాని మొక్కజొన్న రైతుకు మాత్రం గడ్డు కాలం ఎదరైంది. జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి నియోజకవర్గాలలో జూలై మాసంలో వర్షాల పరిస్థితి నిరాశజనకంగా ఉంది. జిల్లా వ్యాప్తంగా 150 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా కేవలం 72.3 మిల్లీ మీటర్లకు మాత్రమే పరిమితమయ్యింది. కొల్లాపూర్ నియోజకవర్గంలో పంటల పరిస్థితి కొంత ఆశాజనకంగా ఉన్నప్పటికి నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాలలో పంటల పరిస్థితి దారుణంగా ఉంది. అచ్చంపేట నియోజకవర్గంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం రికార్డు కావడంతో పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుంది.



కల్వకుర్తి: భగత్‌సింగ్ తండా సమీపంలో వాడుముఖం పట్టిన జొన్న పంట

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి



గోల్ఫ్ సాధించాడు



హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్నగ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్‌ఆర్‌ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసి వేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్





శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!



మీకుతెలుసా?


'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.



రంగులు దిద్దండి



బొమ్మ గీయండి



ఔనా!



- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

BANK PO/ CLERKS EXAM SPECIAL

1. **Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?**
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr
2. **As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?**
a) Company Shares
